మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 19.06.2026 | సంపుటి : 01 | సంచిక : 164 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 19.06.2026 | Volume : 01 | Issue : 164 | Pages : 12 | Cost : 2/- |






## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

- పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు
- పిటిషన్‌పై సుప్రీం విచారణ



**న్యూఢిల్లీ,జూన్ 18 :** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మో హనలతో కూడిన ధర్మాసనం, న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను మిగతా2లో...

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్




**హైదరాబాద్,జూన్ 18 :** నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కం చెరువు సమీపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభి స్తారు. ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణ కు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని మిగతా2లో...



## వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సీఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,జూన్ 18 :** ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా2లో...

## ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

● పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది ● హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం ● ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది ● మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం ● గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం ● మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్ 18 :** ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో మిగతా2లో...

## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



2లో

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమి గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 18:** రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా భివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంద ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధుల ను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో

మిగతా2లో...

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జులై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూన్ 18 :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా

మిగతా2లో...



## రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళతాం
- ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం
- రైతుబీమా పథకం కింద ఎల్ఐసికి బీమా మొత్తం చెల్లింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,జూన్ 18 :** రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యూరియా సరఫరా ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా

మిగతా2లో...

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

● నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ● కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు ● ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ





**న్యూఢిల్లీ,జూన్ 18 :** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు

మిగతా2లో...

## నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

● వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి ● మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి ● వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**హైదరాబాద్,జూన్ 18 :** రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్

మిగతా2లో...

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో



కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు.

# రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి తప్పుకుంటుందని మంత్రి తుమ్మల విమర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూడా కేందప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించా లని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుం బాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. ల్గ÷తు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభు త్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.

# కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది.

# ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

# హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించా లని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుం బంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

**కరీంనగర్,జూన్ 18:** ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి-మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స

# పేద ప్రజలయొక్క పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి,..

- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,,.
- ఉప్పుసాక గ్రామపంచాయతీ సర్పంచ్ వరస. మంగమ్మ ,, ఉప సర్పంచ్ పోదాం సుధాకర్,,.





**బూర్గంపాడుమండలం/ప్రజావాణి/ప్రతినిధి/జూన్ 18,,..** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధిఎంతో ఉపయోగపడుతుందని,దీనిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మణుగూరు లోని తన క్యాంపు కార్యాలయంలో బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామానికి చెందిన రెంటల. వీరస్వామికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు అయిన 44000 రూపాయల చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారు హాస్పిటల్ ట్రీట్మెంట్ అయిన తర్వాత వ్యక్తి పేరు మీద బిల్స్ తీసుకొని తనక్యాంపు కార్యాలయంలో నేరుగా తనకె అందజేయాలన్నారు. అర్హులైన వారందరికీ,, సీఎం రిలీఫ్ ఫండ్,,ముఖ్యమంత్రి సహాయానిది అందే విధంగా చూస్తానన్నారు. ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిది ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇది పేద ప్రజల ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద, ధనికా అనే తేడా లేకుండా ప్రజలు ఏ సమస్య ఉన్న తన దృష్టి తీసుకురావాలన్నారు. పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిర ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుసాక గ్రామపంచాయతీ సర్పంచ్ వరస.మంగమ్మ , ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ , బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య,ఎడమ రామారావు, మడకం.చంద్రం, కొరస.వెంకటేశ్వర్లు, ఇస్లావత్.ాగాంధీ, బూర్గంపడ్ మండలం యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోడే తిరుపతిరావు మరియు వార్డు సభ్యులు కోరస.వెంకటేశ్వర్లు, అజ్మీర,బాబురావు, సోడే జయంతి ,బొల్లి రామకృష్ణ,, ధరావత్ జానకి రాంబాబు, మడకం అరుణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడిపై విశ్వాసం చాటిన ప్రభుత్వ ఉద్యోగి..!

- కూతురిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచిన వరికోలు శ్రీనివాస్



**బెజ్జంకి జూన్ 18 (ప్రజావాణి)**ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలంటే ముందుగా ప్రభుత్వ ఉద్యోగులే ఆదర్శంగా నిలవాలనే సందేశాన్ని చాటుతూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి వరికోలు శ్రీనివాస్ తన కూతురిని స్వగ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.చిగురుమామిడి మండలంలో జి.పి.ఓగా విధులు నిర్వహిస్తున్న వరికోలు శ్రీనివాస్, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకంతో పాటు గ్రామ పాఠశాలను కాపాడుకోవాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం వల్ల గ్రామస్తులు, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవ్, ఉపాధ్యాయులు శేఖర్, గ్రామ సర్పంచ్ చిలుముల సతీష్, ఉపసర్పంచ్ అన్నాడి లత, అంగన్‌వాడీ వర్కర్ రాచకొండ విజయశ్రీ, వార్డు సభ్యులు చిలుముల రజిత, ఉప్పునీటి రాకేష్ తదితరులు వరికోలు శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# ప్రతి వార్డులో కౌన్సిలర్లు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య








**ప్రజావాని జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు నెల రోజులపాటు చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని 1వ, 4వ వార్డుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని 36 వార్డుల్లో ప్రతి కౌన్సిలర్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వార్డులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి వార్డులో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచేలా యజమానులకు తెలియజేయాలని, నిర్లక్ష్యం చేసినట్లయితే ఆయా ఓపెన్ ప్లాట్ యజమానులపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ సప్లై సిబ్బంది ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు మురికి కాలువలు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ ఆటోరిక్షాలకు మాత్రమే అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పురేళ్ల శైలజ సుధాకర్, కొమ్ము సుధాకర్, వార్డు అధికారులు నవ్య, ప్రణిత, వెంకటేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఆర్పీలు సంధ్య, అనంతుల పద్మ, లక్కిరెడ్డి శోభారాణి, వాటర్ లైన్‌మెన్ కుమార్, శానిటేషన్ సిబ్బంది వెంకటస్వామి, రాజేందర్, శనిగారపు కమల, చింతల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం లేచిపోయిన ఇంటిపై కప్పులు







**చింతలపాలెం జూన్ 18(ప్రజావాణి)** చింతలపాలెం మండలంలోని తమ్మారం గ్రామంలో బుధవారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం భారీ నష్టాన్ని మిగిల్చింది. బలమైన గాలులకు తోడు వర్షం కురవడంతో గ్రామంలో పలుచోట్ల ఇండ్ల రేకులు ఎగిరిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దేవరపల్లి జానకి ఇంటి రేకులు పూర్తిగా గాలికి ఎగిరిపోయాయి. అకాల వర్షం, బలమైన గాలుల ప్రభావంతో గ్రామంలోని పలుచోట్ల చెట్లు కరెంట్ తీగల మీద విరిగిపడ్డాయి అలాగే గేద కాశిరెడ్డి ఇంటి పైన ఉన్న గోడ విరిగిపడ్డది.ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు.నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# లోకంలో డబ్బు..హోదా కంటే స్నేహబంధమే గొప్పది...

- జీవితంలో వడిదొడుకులు వస్తూ ఉంటాయి..పోతు ఉంటాయి.
- మనిషి కట్టే కలేవరకు.. తోడుండేది స్నేహం ఒక్కటే.
- మనిషి చివరివరకు తోడు..వచ్చేది స్నేహితులే.
- నాలుగు రోజుల ఈ బొమ్మలాటలో నలుగురిని సంపాదించుకోవాలి.
- స్నేహబంధం పై మన ప్రజావాణి ప్రత్యేక కథనం.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18**నేటి సమాజంలో డబ్బు , హోదా , ఆస్తులు మనిషికి గౌరవాన్ని తీసుకురాగలవు. కానీ చిన్ననాటి స్నేహితుల తో ఏర్పడిన అనుబంధం మాత్రం జీవితాంతం మధుర జ్ఞాపకంగా నిలిచి పోతుంది. చిన్నతనంలో కలిసి ఆడుకున్న రోజులు , పంచుకున్న ఆనందాలు , కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలిచిన క్షణాలు ఎప్పటికీ మరువలేనివి.కాలం గడిచినా , పరిస్థితులు మారినా , ఎవరు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా బాల్య స్నేహితులను కలిసి నప్పుడు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. డబ్బు , హోదా తాత్కాలిక మైనవైతే , నిజమైన స్నేహ బంధం శాశ్వతమైనది. జీవితంలో ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొంటూ..జీవితాన్ని కొనసాగిస్తుంటాం. అందులో స్నేహితుల పాత్ర కూడా గొప్పదే. స్నేహబంధం లో స్నేహితుడు సచ్చి అతని కట్టే కాలే వరకు స్నేహం బంధం చెరగని ముద్ర వేసుకుంటుంది. మనిషి చివరి వరకు తోడుగా ఉండేది స్నేహితులే. మనిషి జీవితం ఒక బొమ్మలాట అందులో చదువుకున్న రోజుల నుండి పిల్లలు పుట్టి వాళ్లు ఎది గేంత వరకు మనకు సలహాలు సూచనలు ఇచ్చేది స్నేహం ఒక్కటే. స్నేహమే జీవితం స్నేహమే శాశ్వతం. అందుకే జీవితం లో నాలుగు రాళ్లతో పాటు నలుగురిని సంపాదించు కోవాలని పెద్దలు అంటుంటారు. స్నేహబంధం అనేది రక్తసంబంధంతో పని లేకుండా ఏర్పడే ఒక అపురూపమైన అనుబంధం. కష్టసుఖాల్లో తోడుండేది స్నేహం మనసుకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. స్నేహం అనేది స్వచ్ఛమైన బంధం. కులం , మతం హోదా అనే తేడాలు లేకుండా రెండు మనసులు కలిస్తేనే స్నేహం. కష్టసుఖాల్లో తోడుండే నిజమైన మిత్రుల గొప్పతనాన్ని , స్నేహ మాధుర్యాన్ని తెలుపు తుంది. స్నేహబంధం ఎంత గొప్పదంటే...నింగిని చందమామను విడిచి వెళ్లేంతవరకు , నేలకు బీటలు వచ్చేవరకు , మహాసముద్రంలో నీరు మొత్తం ఇనికే వరకు , ప్రకృతి పచ్చదనం కోల్పోయే వరకు , ఆకాశంలో ఇంద్రధనస్సు కు రంగులు అన్ని వెలిసిపోయే వరకు , భూలోకంలో గాలి అంతటా స్తంభించే వరకు , అగ్ని పర్వతాలలో అగ్ని కీలలు చల్లారే వరకు , నా కళ్ళలో చివరి కన్నీటి బొట్టు రాలే వరకు , నేను తుది శ్వాస విడిచే వరకు నా తోడు నా స్నేహితులే నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు. స్నేహానికి ఎల్లలు లేవు. అది సరిహద్దుల్ని చెరిపేస్తుంది. వికాసానికి బాటలు వేస్తుంది. మంచి మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యం ఉంటుంది. జీవితమనే ఉద్యాన వనంలో అందమైన పుష్పం స్నేహం. "హృదయపు" తలుపును ఒక్కసారి తడితే.. అందులోని మాధుర్యమంతా ప్రతి వృదిలో కుబాలిస్తుంది. ప్రతిఫలాన్ని ఆశించని ఆ బంధం మొగ్గలా ప్రారంభమై..మహా వృక్షంగా ఎదిగి జీవితాంతం తోడునిస్తుంది. ఇద్దరు వ్యక్తులకు , ఇరువురి మనుషులకు సంబంధించిన ఈ 'స్నేహం' తరతరాలకు తీపిని పంచుతుంది. కాలాలకతీతంగా మైత్రి మాధురిమను పెంచు తుంది. కన్నవారితో , కట్టుకున్న వారితో ,తోడబుట్టిన వారితో చెప్పుకోలేని విషయాలను మిత్రులతో చెప్పుకోవడం మిత్రత్వం గొప్పదనం. కష్టసుఖాల్లో అండగా ఉండేవారు నిస్వార్థంగా సాయం అందించేవారు నిజమైన మిత్రులే. స్నేహం ఒక మధురమైన అనుభూతి. దీనికి వయసుతో నిమిత్తం లేదు. ఆటపాటలాడే బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరిలో స్నేహభావం ఉంటుంది. అటువంటి స్నేహానుభూతిని అనుభవిస్తేనే తెలుస్తుంది. సృష్టిలో నా అనేవారు బంధువులు లేని వారైనా ఉంటారేమో గానీ స్నేహితులు లేని వారుండరు. ఇంట్లో చెప్పుకోలేని సమస్యలు బాధలు సైతం వీరితో ఎటువంటి దాపరికం లేకుండా చెప్పుకొని ఓదార్పు పొందుతాం. అదే స్నేహం..స్నేహం ప్రకృతి వంటిది. అది ఆహ్లాదంతో పాటు ఎంతో హాయినిస్తుంది. జీవన యానంలో స్నేహం శ్వాస వంటిది. స్నేహం ఎంతో తీయ్యనైంది. "అమ్మ ప్రేమ" స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం. స్నేహితులతో కలిసి ఉంటే కలిగే ఆనందం చెప్పలేనిది. చిన్నప్పటి నుండి పెద్ద అయ్యేంత వరకు ఆడుకున్న ఆటలు.. పడుకున్న పాటలు చిన్ననాటి మధుర స్మృతులు. అందుకే లోకంలో ఎంత సంపదించు కున్న చిన్న నాటి మధుర మైన స్నేహబంధమే ఎంతో గొప్పదని పలువురు అభి ప్రాయపడు తున్నారు. ప్రతి ఏటా ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారం రోజున ప్రపంచమంతా 'ఫ్రెండ్ షిప్ డే' ను ఘనంగా నిర్వ హించుకుంటున్నారు. స్నేహం పాత బడిన కొద్దీ బాగుంటుంది.

# సుల్తానాబాద్‌లో షీ టీమ్ అవగాహన సదస్సు

- మహిళల భద్రత, సైబర్ నేరాలు, చైల్డ్ సేఫ్టీపై అవగాహన



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 18:** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల మహిళా సమాఖ్యలోని వీఓఏ వి ఓఏ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, చైల్డ్ సేఫ్టీ, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, జనసమ్మర్థ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతరం నిఘా నిర్వహిస్తోందని తెలిపారు.ఎవరైనా మహిళలు లేదా విద్యార్థినులు వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని చెప్పారు.అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని, మహిళలకు ప్రమాదం లేదా బెదిరింపులు ఎదురైతే వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేసి పోలీసుల సహాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కనుకయ్య, షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు

- ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి



**రాయికల్, జూన్ 18 (ప్రజావాణి):** కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి అన్నారు.గురువారం రాయికల్ మండలం వడ్డెర కాలనీ, శివాజీనగర్ అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ, 2 సంవత్సరాల 6 నెలలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు.ఆటపాటలు, సృజనాత్మక కార్యకలాపాలతో పిల్లలకు విద్యాబోధన చేస్తున్నామని, జనరల్ నాలెడ్జ్‌లో పిల్లలను ముందు వరుసలో నిలిపేలా శిక్షణ ఇస్తున్నామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యురాలు మాధురి మురళి, పంచాయతీ కార్యదర్శి అమీర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయురాలు నవ్యశ్రీ, అంగన్వాడీ టీచర్ బియ్యాని సుజాత, ఆయా లక్ష్మి, తల్లులు సంధ్య, లక్ష్మి, లతిక, శ్రీలత, నవ్య, శైలజ, పూజ, రాజశ్రీ, వెంకమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అంతర పంటల సాగుపై అవగాహన సదస్సు




**ప్రజావాణి, జూన్ 18, కౌటాలు:** కన్నెపల్లి గ్రామంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి, ఉపసర్పంచ్ మోర్లె సమత, పంచాయతీ కార్యదర్శి తొడుపునూరి సాయికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫౌండేషన్ తరపున ప్రోగ్రామ్ అసోసియేట్ గజానంద్ గోండ్, సీఆర్పీ మంజుల రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో సాగులో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించే మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పత్తి ఆధారిత 6:1 మరియు 1:1 పప్పుధాన్యాల అంతర పంటల సాగు విధానాన్ని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు రిస్కును తగ్గించడంతో పాటు రైతులకు ఆదాయ భద్రత పెరుగుతుందని తెలిపారు. అలాగే కందులు, పెసర్లు, మినుముల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అంతర పంటల సాగుతో తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల సారవంతత మెరుగుపడటం, వాతావరణ మార్పులను తట్టుకునే స్థిరమైన వ్యవసాయ విధానం ఏర్పడుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోర్లె వనిత, మంజుల, యువ నాయకులు మోర్లె పాండురంగ్, మందడే విజయ్, అదె శ్రీను, బెండరీ శ్రీను, నీకోడే శ్యాంరావ్, గ్రామ పెద్దలు మోర్లె శంకర్, సెండే సంతోష్, బెండరీ నాందేవ్, అదె హనుమంతు, గుర్లే పోచయ్య, మహిళలు నాగోషే ఇందిరాబాయి, వాడాయి సత్యబాయి, మోర్లె తుల్సాబాయి, మోర్లె శ్రీలత, సెండే వెన్నెలతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కీ.శే. శ్రీ మెండె కొమురయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**బెజ్జంకి, జూన్ 18(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని దేవక్కపల్లి స్టేజ్ వద్ద నిర్వహిస్తున్న కీ.శే. శ్రీ మెండె కొమురయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ను బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీతత్వం పెంపొందుతాయని అన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒంటెల సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల రామకృష్ణారెడ్డి, నేరెళ్ల రాజయ్య, రావుల రాజిరెడ్డి, జంగిడి సంజీవరెడ్డి, రావుల గోవర్ధన్ రెడ్డి, పడాల అశోక్, మెండె సంతోష్ తదితరులు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చికిత్స కోసం రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత



**మంథని నియోజక వర్గం, జూన్, 18 ప్రజావాణి:** మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన జంజర్ల సునంద అనారోగ్యంతో హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం సహాయం కోరగా, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆసుపత్రి సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేశారు. క్లిష్ట సమయంలో అండగా నిలిచి వైద్య సహాయం అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు జంజర్ల సునంద కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అండగా నిలుస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని వారు పేర్కొన్నారు.

# అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



**రాయికల్; జూన్ 18 (ప్రజావాణి):** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని 4వ అంగన్వాడీ కేంద్రంలో గురువారం "అమ్మ మాట- అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా 3 సంవత్సరాల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.పసిపిల్లల చేతులతో అక్షరాలు దిద్దించి,విద్యారంభం చేయించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తల్లులు,పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు అనురాధ,సుజాత, సహేరా,బుజ్జమ్మ,కవిత, రమ్య,తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపల్లి లో శ్రీ భూలక్ష్మీ మహాలక్ష్మీ నాభిశిల బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొన్న

- ముని్సపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జూన్ 18 (ప్రజావాణి)** జగ్గయ్యపల్లి గ్రామం లో జరుగుతున్న శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మీ, నాభిశిల బొడ్రాయి ఉత్సవాలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించిన సర్పంచ్ వీరన్న అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అమ్మవార్లను కుటుంబ సమేతంగా పూజిస్తారని తెలుపుతూ శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మీ,నాభిశిల బొడ్రాయి అమ్మవార్ల ఆశీర్వాదంతో జగ్గయ్యపల్లి గ్రామ ప్రజలు జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో మంద రాజేష్,శంకర్ కమిటి సభ్యులు మాజీ సర్పంచ్ వంశీధర్ అనిల్,శ్రీనివాస్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# అద్దాల మేడలు ప్లాస్టిక్ బొమ్మలు చూసి మోసపోకండి వేల ఫీజులు చెల్లించకండిఆర్థికంగా నష్టపోకండి

- 50% ఫీజు రాయితీ కల్పిస్తున్న గార్డియన్ స్కూల్లో మీ పిల్లలను చేర్పించండి
- ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూష్




**జమ్మికుంట జూన్ 18 (ప్రజావాణి)** జమ్మికుంట అద్దాలమేడలు ప్లాస్టిక్ బొమ్మలు మీ పిల్లల భవిష్యత్తును మార్చలేవు పిల్లలకు కావాల్సింది చదువు పొందాల్సిందే విజ్ఞానం తోటోడు తొడ కోసుకుంటే నేను మెడ కోసుకుంటా అనే చందంగా ఉన్నది మన తల్లిదండ్రుల పరిస్థితి చిన్నపిల్లల చదువు కోసం లక్షల రూపాయలు వెచ్చించి అనవసరంగా ఆర్థిక నష్టాలు పొంది అప్పుల పాలవుతున్న పరిస్థితి ఈ రోజు మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది, ఇలా ఎందుకు జరుగుతున్నది అంటే నేను పెద్ద స్కూల్లో చదువుతున్న మా పిల్లగానికి ఎక్కువ ఫీజు కడుతున్న అనేటువంటి స్టేటస్ కు వెళ్లి హంగులు ఆర్భాటాలు చూసి మోసపోతున్నారు తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సింది పిల్లలకు మంచి చదువు, క్రమశిక్షణ ఉత్తమ విద్యార్థిగా రూపొందడం అంతేకానీ అంత పెద్ద బిల్డింగులో మా పిల్లగాడు చదువుకుంటున్నాడు, అక్కడ అద్దాలమేడలు ఉన్నవి ప్లాస్టిక్ ప్లాస్టిక్ బొమ్మలు ఉన్నవి, అని చెప్పి ఆర్థిక నష్టాలు కొని తెచ్చుకుంటున్నారుకాబట్టి జమ్మికుంట పరిసర ప్రాంత తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సింది కొత్తపల్లి నందు గార్డియన్ స్కూల్ నందు 50% ఫీజు రాయితీతో ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను గత మూడు సంవత్సరాల నుండి అందిస్తున్నామని ఈ యొక్క సదవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకొని మంచి విద్యను పొంది విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరుచున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు అద్దాల మేడలు ప్లాస్టిక్ వస్తువులకు మోసపోయి గోసపడే పరిస్థితి తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నట్టు గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్ తెలిపారు.

# నకిలీ విత్తనాల విక్రయం చట్ట విరుద్ధం

- మండలంలో అధికారుల మూకుమ్మడి తనిఖీలు
- 60- 70 మి.మీ వర్షపాతం నమోదైన తర్వాతనే పత్తి విత్తనాలు విత్తుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి జి.సారయ్య





**రేగొండ(గోరికోతపల్లి), జూన్ 18( ప్రజావాణి):** నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసిన ప్రతీ ఒక్కరు చట్ట పరమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుందని విత్తన విక్రయ దుకాణ యజమానులను గురువారం అధికారులు హెచ్చరించారు.ఈ మేరకు టాస్కోర్స్ సభ్యులు తాహాసిల్దార్ ఎన్.హేమ,స్థానిక ఎస్సై ఎస్.త్రిలోకనాథ్ రెడ్డి,భూపాలపల్లి డివిజన్ ఏడిఏ ఎన్. రమేష్,మండల వ్యవసాయ అధికారి జి. సారయ్యలు మూకుమ్మడిగా మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం,పరమేశ్వర ఏజెన్సీస్,పలు విత్తన దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా సరుకు నమోదు పట్టి,రసీదు పుస్తకాలు,విత్తన ఇన్వాయిసులను తనిఖీ చేయడం జరిగింది. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు విధిగా లాట్ నెంబర్ తో కూడిన వివరాలతో రసీదు ఇవ్వాలని అట్టి రసీదును పంట కాలం అయిపోయే వరకు రైతులు భద్రపరుచుకోవాలని రైతులకు వివరించాలని సూచించారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లో లూజ్ పత్తి విత్తనాలు,బిజీ 3 పత్తి విత్తనాలను వాడకూడదని అట్టి విత్తనాలు గ్రామాలలో సంచరించి అమ్మకాలు జరిపే వ్యక్తుల వివరాలు వెంటనే పోలీసు అధికారులకు కానీ వ్యవసాయ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు విత్తనాలను అదీకృత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.అదేవిధంగా రైతులు పత్తి విత్తనాలను తొందరపడి నాటవద్దని 60- 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతనే పత్తి విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన: సిపిఐ పార్టీ నాయకులు

- జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి --సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్






**మేడిపల్లి జూన్ 18( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ లోని ప్రభుత్వ పాఠశాలలను సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నాయకులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కొరత, తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య సమస్యలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల లోపం వంటి అంశాలను పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 625 మంది విద్యార్థులు ఉన్నారని విద్యార్థుల సంఖ్య ఆధారంగా టీచర్స్ సరిపడలేరని అలాగే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని పోస్టు ఖాళీగా ఉందని,స్కూల్లో మూడు తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని వెంటనే కొత్త తరగతి గదిలు నిర్మించాలని ఉపాధ్యాయులు తెలియ జేశారు.మధ్యాహ్న భోజనంలో సరిగ్గా నాణ్యత ఉండడం లేదని విద్యార్థులు పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించా లంటే ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించా లని రచ్చ కిషన్ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని,గుర్తించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి ,పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల సహాయ కార్యదర్శులు సిహెచ్ మాధవి,జి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్,బీసీ సంఘం జిల్లా నాయకులు కె ప్రమీల, బాపురాజు,మండల కౌన్సిల్ సభ్యులు రమాతార, నర్సమ్మ,పార్టీ నాయకులు ఇస్తారి,గణేష్,సోమరాజు, సరిత,భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల రిలే నిరాహార దీక్షలు...

- కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చాకిరి రా.
- మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18** సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం రోజు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండ వెట్టిచాకిరి చేయించు కుంటున్నదని అధికారం లోకి వచ్చేముందు అనేక వాగ్దానాలు ఇచ్చిందని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని పెరుగుతున్న ధరలకు అను కూలంగా కనీస వేతనాలు ఇస్తామని కార్మిక చట్టాలు అమలు చేస్తామని , ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని , చెప్పిన మాటలు నేటికీ అమలు చేయడం లేదని అమలు చేయకపోగా కార్మికుల పైన అనేక రకాలైన వేధింపులు జరుగుతున్నాయని ఏళ్ల తరబడిగా అట్టడు కులాలకు సంబంధించిన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ లు మున్సిపల్ పట్టణాల్లో పారిశుద్ధ కార్మికులుగా , ఎలక్ట్రిషన్ గా వాటర్ మెన్ , బిల్లుకలెక్టర్ గా తదితర విభాగాల్లో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ ప్రభుత్వాలకు ఆదా యాలను జమ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేదని వెంటనే మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని పెరుగు తున్న ధరలకు అను కూలంగా కనీస వేతనం చెల్లించాలని , ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని , ఇందిరమ్మ ఇళ్లలో కార్మికు లకు ఇండ్ల నిర్మాణ సౌకర్యం కల్పించాలని , ప్రతి నెల వేతనం చెల్లించాలని , అధికారుల వేధింపులు ఆపాలని , కార్మిక చట్టాలు అమలు జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి స్పందించి మా పరిధిలో ఉన్న స్థానిక సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , మున్సిపల్ వర్కర్స్ అండ్ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఊదరి రామచందర్ , భిక్షపతి , మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిలో ప్రాథమిక నైపుణ్యాల సాధన లక్ష్యంగా పనిచేయాలి

- ఎఫ్ఎల్ఎన్ 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి :
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 18** ప్రతి కాంప్లెక్స్, ప్రతి పాఠశాలకు లక్ష్యాలు నిర్దేశించాలి ఉపాధ్యాయులు బృందంగా పనిచేసి గత ఏడాదికంటే మెరుగైన ఫలితాలు సాధించాలి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, ప్రాథమిక గణితంలో కనీస నైపుణ్యాలు సాధించేలా లక్ష్యబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో విద్యాశాఖ కాంప్లెక్స్ హెచ్ఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో విద్యా కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు తగిన శిక్షణ అందించి, ఎఫ్ఎల్ఎన్ 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి, పిల్లల్లో చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.2026--27 విద్యా సంవత్సరానికి ప్రతి కాంప్లెక్స్ స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించడంతో పాటు, ఆయా కాంప్లెక్స్ల పరిధిలోని ప్రతి పాఠశాలకు ప్రత్యేక లక్ష్యాలు నిర్ణయించి వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సమష్టిగా పనిచేసి ప్రాథమిక నైపుణ్యాల సాధన లక్ష్యాన్ని చేరుకోవాలని, విద్యా సంవత్సరం మొత్తం ఇదే ఉత్సాహంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గత ఏడాది జిల్లాకు మంచి ఫలితాలు వచ్చాయని, ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధిని ఉపాధ్యాయులు తమ బాధ్యతగా భావించాలని, పాఠశాలల్లో ఎదురయ్యే ఏ సమస్యనైనా ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైతే కాంప్లెక్స్ స్థాయిలో వర్క్ అడ్జస్ట్మెంట్ చేసుకుని, ఆ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, అకడమిక్ అధికారి పి.ఎం. షేక్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా.... ప్రజలే ముఖ్యంగా

- 16 ఏళ్లుగా నిరంతర సేవ.. వేలాది మందికి చల్లని మజ్జిగ, మినరల్ వాటర్ పంపిణీ.
- ఇల్లంతకుంటలో బి టీ అర్ ఫౌండేషన్ సేవలకు ప్రశంసల వెల్లువ.
- పదవి కోసం కాదు.. ప్రజల కోసం సేవ: బెంద్రం తిరుపతి రెడ్డి
- నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడు.
- దాహంతో వచ్చిన వారికి దైవంలా నిలుస్తున్న తిరుపతి.
- పేదింటి ఆడబిడ్డలకు అన్నగా అండా.
- 16 సంవత్సరాలుగా చలివేంద్రం నిర్వహిస్తున్న బెంద్రం తిరుపతి రెడ్డి.
- ఎన్నో రకాలుగా ప్రజలకు అందుతున్న సేవలు.
- ప్రజల గుండెల్లో సేవామూర్తి.. బెంద్రం తిరుపతి రెడ్డి"









**రాజన్న సిరిసిల్ల, స్పెషల్ స్టోరీ (ఇల్లంతకుంట )**రాజకీయ నాయకులు ఎందరో ఉంటారు... ప్రజల మధ్యకు వచ్చి సేవ చేసే వారు మాత్రం అరుదు. పదవులు లేకపోయినా, ప్రచారం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తూ, దాహంతో ఉన్నవారికి నీళ్ళు, మజ్జిగ అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్న బెంద్రం తిరుపతి రెడ్డి సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి" అని స్థానికులు కొనియాడుతున్నారు.ఎండలో చల్లని నీడలా... దాహంతో ఉన్నవారికి చల్లని మజ్జిగలా... ఇల్లంతకుంట ప్రజల గుండెల్లో సేవామూర్తిగా నిలుస్తున్నబెంద్రం తిరుపతి రెడ్డి.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న వేళ, ప్రజల దాహార్తిని తీర్చేందుకు బెంద్రం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.బి టీ అర్ (బెంద్రం తిరుపతి రెడ్డి ) ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి వేసవిలో 100 రోజుల పాటు చలివేంద్రం ఏర్పాటు చేసి, మినరల్ వాటర్‌ను ఉచితంగా అందిస్తూ వేలాది మంది ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నారు.అంతేకాకుండా ప్రతి గురువారం 500 లీటర్ల చల్లని మజ్జిగను గేదె పాలతో తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం విశేషం. మండలానికి వచ్చే ప్రజలు, ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకుంటూ బెంద్రం తిరుపతి రెడ్డి సేవా తత్వాన్ని అభినందిస్తున్నారు.పేదింటి నిరుపేద కుటుంబానికి ఆడబిడ్డలకు ఆసరాగా అండగా టెక్ మంచాలు ఇస్తూ ఆదుకుంటున్నాడు. అతనికి తోచిన సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నాడు. ఇల్లంతకుంట లో ప్రజలకు అన్న లా ఆసరావుతూ సేవ చేస్తున్నాడు. అందరి మన్నోన్నలు పొందుతూన్న బి టీ అర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి.ఈ సందర్భంగా మండల యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..... "ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు. ఎండల బారిన పడుతున్న ప్రజలకు కొంతైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.ఎన్నో నిరుపేద కుటుంబాల కు ఆపద్బాంధవుల అండగా నిలుస్తున్నాడు.ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు మ్యాకల మల్లేశం, గుగ్గిళ్ల ఆంజనేయులు, బొంగొని శ్రీనివాస్, బాంగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొని సేవలను విజయవంతం చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడిగా రఫీ గౌహర్

- 2026--27 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యదర్శిగా అంబాల తిరుపతి, ట్రెజరర్‌గా సుధీర్ బాబు ఎన్నిక



**ఆర్మూర్ టౌన్, జూన్ 18 (ప్రజావాణి ప్రతినిధి లిక్కి శ్రావణ్ కుమార్):**ఆర్మూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడిగా సీనియర్ లయన్ సభ్యుడు లయన్ మొహమ్మద్ రఫీ గౌహర్ 2026--27 సంవత్సరానికి గాను జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో అధ్యక్షుడు, జోన్ చైర్మన్, రీజినల్ చైర్మన్‌తో పాటు జిల్లా స్థాయిలో పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన రఫీ గౌహర్‌కు మరోసారి సభ్యులు అవకాశం కల్పించారు.అదే సమావేశంలో కార్యదర్శిగా లయన్ అంబాల తిరుపతి, ట్రెజరర్ గా లయన్ సుధీర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రఫీ గౌహర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించండి..

- జోగిపేట ఎస్ఐ గిరి శ్రీకాంత్



**ప్రజావాణి, అందోలు ప్రతినిధి:** శాంతిభద్రతల పరిరక్షణలో పట్టణ ప్రజలతో పాటు యువత సహకరించాలని అందోలు-జోగిపేట నూతన ఎస్ఐ గిరి శ్రీకాంత్ అన్నారు.ఆయన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా జోగిపేట యూత్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ యూత్ నాయకులు చోటు ఖాన్,అఫ్రోస్ పాషా, నవీన్, జయంత్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్: డీఈఓ రోహిణి



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 18సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణి ఆదేశాలు జారీ చేశారు.వివిధ జర్నలిస్టు సంఘాల వినతి మేరకు Lr.No.1877/B1/2026, ఈనెల 16వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులను జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలకు, జర్నలిస్టు సంఘాల నాయకులకు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు పంపించారు.ఈ సందర్భంగా డీఈఓ రోహిణి మాట్లాడుతూ.. "సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల సేవలు అమూల్యమైనవి. వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నదే మా లక్ష్యం. పాఠశాలల యాజమాన్యాలు సహృదయంతో సహకరించాలి. ఉచిత విద్య కల్పనలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మండల విద్యాధికారులను సంప్రదించవచ్చు. ఇది జర్నలిస్టు సమాజానికి అందించే ప్రోత్సాహం" అని పేర్కొన్నారు.

# చికటి మామిడి గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది...

- హెచ్ఎండీఏ నిధులతో శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చికటి మామిడి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ , డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గురువారం రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు విప్ ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విప్ ఆలేరు శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభ తరం అవుతాయని , వర్షాకాలం లో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని , రోడ్లు , డ్రైనేజీలు , తాగునీటి సౌకర్యాలు , విద్యా , వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని , ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేలా అనేక సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. చికటి మామిడి గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , పార్టీ నాయకులు , అధికారులు , మహిళలు , యువకులు , గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ఫకీరుగూడెం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బీర్ల అయిలయ్య పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని , గ్రామంలో సుఖ శాంతులు , ఐశ్వర్యాలు నెలకొనాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాల కు గ్రామ దేవతల ఆలయాలు ప్రతీకలని అన్నారు. గ్రామాల్లో ప్రజల ఐక్యత , భక్తి , ఆధ్యాత్మికతకు ఇలాంటి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తా యని పేర్కొన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక , సాంస్కృతిక , వారసత్వ పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. భక్తి భావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , ఆలయ కమిటీ సభ్యులు , పార్టీ నాయకులు , మహిళలు , యువకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళా శిశు వికాస కేంద్రం ప్రారంభ ఏర్పాటు పరిశీలన...

- పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18** ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రారంభోత్సవ ఏర్పాట్లను గురువారం రోజున పరిశీలించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదు పాయాలు , గదుల ఏర్పాటు , అవసరమైన ఫర్నిచర్ , మహిళలు , చిన్నారులకు అందించ నున్న సేవలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. మహిళలు , చిన్నారుల సంక్షేమం , సాధికారతకు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథులకు , ప్రజలకు , ప్రజా నిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , ఆలేరు ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ అంత్యక్రియల్లో 'ప్రజాప్రతినిధి' ముందడుగు..

- సొంత ఖర్చులతో దహన సంస్కారాలు పూర్తి చేసిన సర్పంచ్



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 18 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో స్థానిక సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ తన ఉదారతతో మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన మడ్డి ఇందిర అనే మహిళ అప్పుల బాధ తాళలేక గత మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆమె కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన సర్పంచ్ మల్లేష్ అన్నీ తానై ముందడుగు వేశారు... తానే దగ్గరుండి పాడే మోశారు. అంతేకాకుండా, తన సొంత డబ్బులు రూ. 20 వేల ఖర్చు చేసి హిందూ సాంప్రదాయబద్ధంగా ఆమె దహన సంస్కారాలను పూర్తి చేయించారు. మల్లేష్ గౌడ్ సర్పంచ్‌గా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఇద్దరు నిరుపేదలకు తన సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహించి అండగా నిలిచారు. సర్పంచ్ చూపిన ఈ ఉదారత, సేవా భావంపై స్థానిక గౌడ కులస్థులతో పాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విపత్తు సమయంలో ఒక ప్రజాప్రతినిధిగా ఆయన స్పందించిన తీరును కొనియాడుతూ, మల్లేష్ గౌడ్‌పై గ్రామస్తులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

# నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు -- మాజీ కౌన్సిలర్ శివశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 18 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**అందోల్-జోగిపేట ప్రాంతంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను కాంగ్రెస్ మైనారిటీ యూత్ లీడర్ చోటు ఖాన్, అఫ్రోజ్ పాషా, నవీన్, జయంత్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తమ సేవలను ప్రజలకు అంకితం చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు శివశంకర్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలతో మమేకమై పనిచేసే తీరును కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. శివశంకర్ మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

- ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి
- ఘనంగా ప్రారంభమైన 'ఎండపల్లి ప్రీమియర్ లీగ్'..



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 28 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున 'ఎండపల్లి ప్రీమియర్ లీగ్' క్రికెట్ పోటీలను స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారం సునీత రెడ్డి మాట్లాడుతూ.... ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన క్రీడాకారులు నిరాశ పడకుండా గెలిచే వరకు పట్టుదలతో ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రోజుల్లో యువత గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు బానిసలై చెడుదారుల పట్టకుండా, ఇలాంటి క్రీడల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, యువత క్రీడలను ఎంచుకోవడం ద్వారా వారి భవిష్యత్తుకు మరిన్ని ఉన్నత అవకాశాలు మెరుగుపడతాయని సర్పంచ్ హితవు పలికారు. ఈ ప్రీమియర్ లీగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు ఆకర్షణీయమైన ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేయనున్నట్లు సర్పంచ్ ప్రకటించారు. ఈ క్రీడా ప్రారంభోత్సవంలో సర్పంచ్‌తో, ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి కొమురయ్య, వార్డు సభ్యులు సబ్బ మధు, ఇప్ప రాజేశం, సంపత్, స్వామి, రేగుంట అంజి, గ్రామపంచాయతీ కార్యదర్శి కొమురయ్య, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్



**బెజ్జంకి, జూన్ 18 (ప్రజావాణి)** మానకొండూరు మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట, గూడెం, బెజ్జంకి, చిలాపూర్ గ్రామాల్లో పర్యటించి, ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించి, కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, బెజ్జంకి గ్రామ సర్పంచ్ పెద్దన్న శ్రీధర్, చిలాపూర్ పల్లి సర్పంచ్ శ్రీనివాస్, సంజీవరెడ్డి, మొండయ్య, శ్రీనివాస్ గుప్తా, , రావుల రామకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, ఎలా శేఖర్ బాబు, రమేష్, కొరివి తిరుపతి, డీటీ రాజు, మల్లికార్జున్, శ్రీకాంత్, రాజ మహేందర్ రెడ్డి, అజయ్, శివ మహేష్, శేఖర్, కిరణ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేకల మృతి భాజపాకు తీవ్ర నష్టం సంకినేని



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 18** తెలంగాణ మరియదశ పోరాట నాయకులు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి భారతీయ జనతా పార్టీకి తీరని నష్టమని మాజీ శాసనసభ్యులు, భాజాపా కేంద్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంకితభావం, కృషి పట్టుదలతో ముందుకు సాగే తత్వం మేకల సొంతమన్నారు. పార్టీ ఎదుగుదలకు నిరంతరం శ్రమించారని, గడ్డిపల్లిలో నిర్వహించే మాత జాతరలో పార్టీ ఫ్లెక్సీలతో సెంట్రల్ అట్రాక్షన్ గా నిలిచేవారున్నారు. మంచి క్రమశిక్షణ గల నాయకున్ని చిన్న వయసులోనే అకాల మరణం సంభవించడం భారతీయ జనతా పార్టీకి మనోవేదన లాంటిదన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వజరీ కమిటీ మాజీ బోర్డు మెంబర్లు సంధ్యాల సైదులు, పోకల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి మధు, జిల్లా కార్యదర్శి తాళ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పోకల రాములు, కొణతం సత్యనారాయణ రెడ్డి, అన్నారం సర్పంచ్ సుందరి రామారావు, రామినేని కృష్ణయ్య, రామినేని బిక్షమయ్య, కొప్పుల రాంరెడ్డి, చిత్తలూరి సోమయ్య, ఎడవెల్లి బాటసారి తదితరులున్నారు.

# విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

- కస్తూరిపల్లి రమేశ్ బాబు, సిద్ధిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు




**ప్రజావాణి, నంగునూరు, జూన్ 18:** మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, కృత్రిమ మేధ వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలని సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కస్తూరి పల్లి రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. రమేశ్ బాబు స్వగ్రామమైన గట్ల మల్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ మాజీ సర్పంచి కర్ణకంటి రవీంద్రాచారి చొరవతో సిద్ధిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కస్తూరిపల్లి రమేశ్ బాబు రూ.60 వేలు వెచ్చించి కొనుగోలు చేసిన కంప్యూటర్ గురువారం అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రమేశ్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్ల అవసరం ఎంతో ఉందని చెప్పారు. దీనిని సక్రమంగా వినియోగించుకుని కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ బహుకరించిన రమేశ్ బాబుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదాసి రమేశ్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంప్యూటర్ ను వినియోగించుకుని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుతామని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సాయం అందించే దాతలను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు పాఠశాల అభివృద్ధి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కర్ణకంటి రవీంద్రాచారి, ఉపాధ్యాయులు అశోక్, విజయ్ కుమార్, నోముల లింగం, పంతం నరేశ్, దర్శనాల రాజ్ కుమార్, బాబు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే రైతులకు అధిక లాభాలు

- వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చాపల శ్రీనివాస్..
- మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సస్ పథకం కింద కందుల మినీకిట్ల పంపిణి

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, జూన్18:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం.ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల.శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతనఏమ్ సి వైస్ చైర్మన్ పి.మల్లేశం తో కలిసి వికారాబాద్ మండల వ్యవసాయశాఖ అధికారి జీ.ప్రసన్న లక్ష్మి,ఏడిఏ వెంకటేశం,ఏఈఓ అయ్యప్ప ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా రెడ్ గ్రామ్ కంది విత్తనాలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాణ్యమైన విత్తనాల



ద్వారా మంచి పప్పు ధాన్యల ఉత్పత్తులు పెరుగుతాయని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం.ప్రసాద్ కుమార్ హయాంలో రైతులకు అన్నీ విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్నారని సకాలంలో ఎరువులు,విత్తనాలు,సబ్సిడీలో స్పింక్లర్,డ్రిప్, వ్యవసాయ ఆదరిత పనిముట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు మినీకట్ల పంపిణి జనరల్ ఎస్సి,ఎస్టీ వర్గాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టానున్నట్లు తెలిపారు. అలాగే మహిళా రైతులు, చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం సూచించిందనీ తెలిపారు మండలానికి మొత్తం 326 కందుల మినికిట్లు కేటాయించరని ప్రతి మినికిట్ లో 4 కిలోల నాణ్యమైన కందుల విత్తనం అందజేయడం జరుగుతుందని విత్తన శుద్ధి కోసం(రైజోబీయం కాల్చర్)కూడా రైతులకు పూర్తిగా ఉచితంగా పంపిణి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్ సి సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఏమ్ సి డైరెక్టర్లు విజేందర్ రెడ్డి,పాపి రెడ్డి, ప్రభాకర్,రాజు నాయక్,రమేష్ నాయక్,వట్టం నర్సిములు మండలనికి చెందిన వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆలేరు గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్...

- విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పై ఆరా.
- అధికారులకు పలు సూచనలు చేసిన అదనపు కలెక్టర్ భాస్కరరావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18** గురువారం రోజు ఆలేరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ



గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ భాస్కర రావు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు , విద్యార్థుల హాజరు , భోజనశాల , ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మొత్తం ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థుల , సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు , మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు , ఆహార నాణ్యత , నిర్వహణ పై వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'ప్రజా పాలన' ప్రజాసమస్యలకు తక్షణ పరిష్కారం....!

- ప్రజా సమస్యలపై తక్షణ స్పందన.. 24 గంటల్లోనే వాటర్ ప్లాంట్‌కు మోక్షం.
- ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో 11వ వార్డులో శుద్ధజల కేంద్రం వినియోగంలోకి.
- మరమ్మత్తు అనంతరం స్విచ్ ఆన్ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్.

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -18 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.వేములవాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ప్రజల తాగునీటి కష్టాలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. గత కొంతకాలంగా పూర్తిగా నిరుపయోగంగా మారిన స్థానిక శుద్ధజల కేంద్రాన్ని (వాటర్ ప్లాంట్) మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన పునః ప్రారంభించారు. మరమ్మతులు పూర్తయిన ఈ ప్లాంట్‌ను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో కలిసి గురువారం ప్రజలకు వినియోగంలోకి తీసుకువచ్చారు. అయితే ?ఇటీవల నిర్వహించిన 'ప్రజా పాలన - పట్టణ ప్రణాళిక' వార్డు సభలో స్థానికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల దుస్థితిని కౌన్సిలర్, వార్డు నాయకులు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి వార్డులో పర్యటించిన చైర్మన్ పుల్కం రాజు, మూలనపడ్డ ప్లాంట్‌ను పరిశీలించి కేవలం 24 గంటల్లోనే మరమ్మతులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే



ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు శ్రమిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే పనులను పూర్తి చేసిన మున్సిపల్ సిబ్బందిని ఆయన అభినందించారు. వార్డు సభలో విన్నవించిన సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపడం, చైర్మన్ వెంటనే స్పందించి నిన్న పరిశీలించి, నేడు ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం పట్ల వార్డు మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నీ గుడి మాన్యాలు పదిలమేనా?

- సర్వే నెంబర్ 45 లో ఉన్నది ఎంత? తిన్నది ఎంత?
- దేవుని భూమికి శఠగోపం

**మంథని నియోజక వర్గం, జూన్ 18, ప్రజావాణి:** మంథని పట్టణం నడిబొడ్డులో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి గుడి మాన్యాలు అన్య ప్రాంతం అవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి సర్వేనెంబర్ 880 (0.08) గుంటలు, సర్వే నెంబర్ 1003 (1.05) ఎకరాలు, సర్వే నెంబర్ 1005 (2.01) ఎకరాలు, సర్వే నంబర్ 45(11.05) ఎకరాలు, అడవి సోమన్ పల్లి లో సర్వే నెంబర్ 119 (0.13) ఎకరాలు, ముత్తారం మండలం ఖమ్మం పల్లి లో సర్వేనెంబర్ 442 (1.07) ఎకరాలు గుడిమాన్యాలు ఉన్నాయి. వీటిని తరి, ఖుష్కి భూములుగా గుర్తించారు. వీటిని సంవత్సరానికి ఒకసారి బహిరంగ వేలం ద్వారా కౌలుకు ఇచ్చి రైతుల ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయానికి సమకూరుస్తున్నారు. సర్వే నెంబర్ 80 లో 0.08 భూమి ఉండగా దేవాలయ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని వార్తా కథనాలు వచ్చిన సంవత్సరానికి ఈ మధ్యనే సర్వే చేయించామని ఆలయ ఈవో శంకర్ తెలిపారు. మంథని పట్టణ శివారులో అయ్యగారి చెరువు శ్రీపాద కాలనీ మధ్యలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి గుడి మాన్యం సర్వేనెంబర్ 45 లో 11.05 ఎకరాల భూమి



ఉంది. ఇందులో సుమారు మూడు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు పలువురు బహటంగానే అనుకుంటున్నారు. సదరు భూమి హద్దుదారులు క్రమక్రమంగా గుడిమాన్యాన్ని ఆక్రమించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు మేల్కొని సర్వే నెంబర్ 45 లోని 11.05 ఎకరాల భూమిని సర్వే నిర్వహిస్తే అన్యాక్రాంతమైన భూమి తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై ఆలయ ఈ వో శంకర్ ను ఫోన్ లో సంప్రదించగా అన్యాక్రాంతమైన విషయం తన దృష్టికి రాలేదని




సదరు భూమిని సర్వే చేయుటకు లెటర్ రాస్తానని అన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

- పంట ప్రయోజనాలు.. సాగు విస్తరణాన్ని పెంచేందుకు కృషి చేయాలి.
- జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18**ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని , రైతులకు ఈ పంట వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను కోరారు.గురువారం రోజు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జూమ్ మీటింగ్ ద్వారా ఉద్యాన శాఖకు సంబంధించిన పథకాలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం



2026-27 గాను నిర్దేశించిన లక్ష్యాలను గురించి సమీక్షించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ పథకశీను పంట మార్పిడిలో భాగంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. కోతులు , అడవి పందుల బెడద ఉండదు కనుక రైతులను ఆయిల్ పామ్ సాగు దిశగా అడుగులు వేయించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన తర్వాత నాలుగవ ఏడాది నుండి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ప్రతి సంవత్సరం ఆదాయం పొందవచ్చునని , రవాణా, మార్కెటింగ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు కేటాయించిన కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని , ఒక ఎకరానికి సుమారు 10 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుంది కనుక దీని ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి సుమారు రూ. 1,20,000/- నుండి రూ. 1,50,000/- వరకు నికర ఆదాయం పొంద వచ్చు కనుక రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అంది పుచ్చుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి కె. హేమలత , ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

# అభయ యాప్ ఫేజ్-3తో ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా....!

- 100 ఆటోలకు క్యూ ఆర్. కోడ్‌లు, డ్రైవర్లకు ప్రమాద భీమా పత్రాల పంపిణీ ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు.
- ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -18 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభయ యాప్ (నా ఆటో ప్రయాణం సురక్షితం) ఫేజ్-3 కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో 100 ఆటోలకు అభయ క్యూ ఆర్. కోడ్‌లను అనుసంధానం చేసి, ఆటో డ్రైవర్లకు ప్రమాద భీమా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈకార్యక్రమం ద్వారా ప్రయాణికులకు సురక్షిత ప్రయాణంపై మరింత నమ్మకం కల్పించడంతో పాటు, ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....ఆటోలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు తాము




సురక్షితంగా ప్రయాణిస్తున్నామనే నమ్మకం కలిగేలా ఆటో డ్రైవర్లు వ్యవహరించాలని సూచించారు.అభయ యాప్ ద్వారా ఆటోలకు ప్రత్యేక క్యూ ఆర్. కోడ్‌లను అనుసంధానం చేయడం వల్ల ప్రయాణికులు ఆటో వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అభయ యాప్ ద్వారా ఆటోలో ముద్రించిన క్యూ ఆర్. కోడ్‌ను స్కాన్ చేస్తే డ్రైవర్ ఫోటో, ఫోన్ నంబర్, వాహన వివరాలు అందుబాటులోకి వస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ కాల్ లేదా పిర్యాదు చేస్తే వాహనం లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరి, సమీప పోలీసులు వెంటనే స్పందించి రక్షణ చర్యలు చేపడతారన్నారు.మహిళలు, ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు తప్పనిసరిగా క్యూ ఆర్. కోడ్ స్కాన్ చేసుకోవాలని, అలాగే ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అసభ్య ప్రవర్తన, హిట్ అండ్ రన్ ఘటనలు లేదా ఆటోలో మరిచిపోయిన వస్తువులపై కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంటల్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని దీనిని ప్రతి సంవత్సరం 50 రూపాయలతో రిన్యువల్ చేసుకోవాలన్నారు.ప్రమాద భీమా ద్వారా ఆటో డ్రైవర్లు మరియు వారి కుటుంబాలకు భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఎస్పీ వెంట ఆర్.ఐ సురేష్ ,ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీనివాస్, అభిచరణ్ ,ఆటో డ్రైవర్లు ఉన్నారు.

# రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం:

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 18**సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే -- వచ్చే పంటకాలంలోనూ బోనస్ కొనసాగుతుంది రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు ముందుగా తెలంగాణ రైతులకే అందించాలి రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే యూరియా ఎరువులను ఇతర రాష్ట్రాలకు తరలించడం వల్ల తెలంగాణలో ఎరువుల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్--మే నెలలకు సంబంధించిన సుమారు 4.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. ఈ విషయంలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రైతుల సమస్యలపై




స్పందించలేదని విమర్శించారు.రైతు గోస పేరుతో యాత్రలు చేస్తున్న బీజేపీ నాయకులు రైతులకు యూరియా అందించడంపై మాత్రం ఎలాంటి చొరవ చూపడం లేదని అన్నారు. రాష్ట్ర రైతుల అవసరాలను విస్మరించి రాజకీయాలకే పరిమితమయ్యారని విమర్శించారు.సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్న ఆయన, ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సుమారు రూ.2,000 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. వచ్చే పంటకాలంలో కూడా సన్నవడ్లకు బోనస్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు. ఈ సీజన్‌లో సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, మార్క్‌ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మక్కజొన్నను సేకరించినట్లు చెప్పారు. మక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతుల ప్రయోజనాల కోసం ఆ భారం భరించిందన్నారు.తమ ప్రభుత్వం ఎప్పుడూ వరి పంట వేయొద్దని చెప్పలేదని స్పష్టం చేసిన ఆయన, పంటల మార్పిడి ద్వారా భూసారం పెరుగుతుందని, రైతుల ఆదాయం మెరుగుపడుతుందని మాత్రమే అవగాహన కల్పించామని చెప్పారు. పామాయిల్ సాగును ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో దిగుమతులపై ఆధారపడకుండా రాష్ట్రాన్ని స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# అసత్య ప్రచారాలతో... ఉనికిని చాటుకునే ప్రయత్నంలో పుట్ట మధు

- అసత్య ప్రచారాలను ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 18**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు గులాబీ కండువాలు కప్పి పార్టీ చేరికలుగా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని సుందిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,దేవాలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్,రేకుంట్ల రవి, వార్డు సభ్యులురామగిరి స్టాలిన్,గర్రెపెల్లి చంద్రకళ నరేష్,మాజీ ఉప సర్పంచ్ తాటి సమ్మయ్య గౌడ్, ఆర్ల సాయి లు బి అర్ ఎస్ నాయకుల అసత్య ప్రచారాన్ని ఖండించారు.గ్రామంలో ప్రజల ఆదరణ కోల్పోయిన తర్వాత మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తన రాజకీయ ఉనికిని చాటుకునేందుకు యువకులకు కండువాలు కప్పి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.మి పార్టీ అధికారం కోల్పోగానే గ్రామంలో మీ ప్రధాన అనుచరుడు జిల్లా స్థాయి నేతను,కాబోయే ఎంఎల్సి,కాబోయే ఎమ్మెల్యే తానేనంటూ చెప్పుకొని తిరిగిన మి నాయకుడు నీ పదవీకాలం పూర్తి కాగానే పదవుల కోసం,అధికారం కోసం,తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం



కాంగ్రెస్ పార్టీలో చేరుతామంటూ హైదరాబాద్ లో అర్ధరాత్రి రాయబారాలు నడిపింది కాద, పిల్లి పాలు తాగిన చందంగా నన్ను ఎవరు చూడరనుకొని సచివాలయంలో మా నాయకుడు మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు ప్రసన్నం చేసుకున్నది నిజం కాదా మా నాయకుడు మంత్రి శ్రీదర్ బాబుని శరణు కోరుతూ చుట్టూ తిరిగింది నిజమో కాదో మీ ప్రధాన నాయకుడిని అడగాలని సూచించారు.మీ బి అర్ ఎస్ పదేండ్ల ప్రభుత్వ పాలనలో అన్ని అనుభవించి అధికారం పోగానే దూరంగా ఉంటూ ఈరోజు వరకు మి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఎందుకు ఉంటున్నారో ఆలోచించు కోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేని వారిని తమ పార్టీలో చేరినట్లుగా చూపించడం ప్రజలను మభ్యపెట్టే చర్య అని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు,ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని,అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచుతున్నారని చెప్పారు.అసత్య ప్రచారాలకు బదులుగా ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని,తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ సూచించారు.

# కొనసాగుతున్న ఈసెట్ - 2026 కౌన్సెలింగ్



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 18:** రాష్ట్రవ్యాప్తం గా జరిగే ఈసెట్ - 2026 ప్రవేశాల కౌన్సెలింగ్ స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కొనసాగుతోంది. పాలిటెక్నిక్ డిప్లొమా చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించ డానికి వీలుగా, ఈసెట్ - 2026 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం మే నెల 15వ తేదినాడు నిర్వహించారు. ఈసెట్ - 2026 లో ఉత్తీర్ణులయిన విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు నిర్వహించే ఈ కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమైం దని ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 19వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో ప్రతి రోజూ 16 స్లాట్స్ ఉంటాయని చెప్పారు. ప్రతి స్లాట్లో 15 మంది విద్యార్థులకు చెందిన వివిధ రకాల పత్రాల పరిశీలన చేస్తారని తెలిపారు. వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలూ ఇస్తారని కళాశాల ప్రధానాచార్యుడు తెలియజేశారు.ాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసి ఈసెట్ - 2026లో ఉత్తీర్ణులయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విద్యా సంవత్సరం నుండి రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ తో పాటు, హుస్నాబాద్ లోని శాత వాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసెట్ కౌన్సిలింగ్ జరుగుతోందని తెలియ జేశారు. ఇప్పటి వరకు కౌన్సెలింగ్ కోసం 353 మంది స్లాట్ బుక్ చేసుకోగా 344 మంది విద్యార్థులు తమ ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకున్నారని సహాయకేంద్రం సమన్వయకర్త, ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శ్రీ అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియలో సయ్యద్ షహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాసరెడ్డి,మధుబాబు,రాజమౌళి,విజయకుమార్,సంతోష్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## సొంత నిధులతో దేవాలయాల నిర్మాణం.. ఆధ్యాత్మిక విలువలకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు, జూన్ 18 (ప్రజావాణి):**పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు విశేష ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణాలకు సహకరిస్తూ పరమత సహనానికి ప్రతీకగా నిలుస్తున్నారు. గురువారం జేపీ కాలనీ డివిజన్ పరిధి లోని సింఫనీ కాలనీలో శివాలయం, రామాలయం, అమ్మవారి దేవాలయాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భూమిపూజ నిర్వహిం చారు. అనంతరం బండల మల్లన్న





దేవాలయం ఆవరణలో చౌడమ్మ దేవాలయం నిర్మాణానికి భూమిపూజ చేసి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల కోసం తన సొంత నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా కుల, మత భేదాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి సహకరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలలో పరస్పర గౌరవం, సామరస్యం, పరమత సహనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి, ఆధ్యాత్మికత కలగలిసిన ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, మల్లేష్ యాదవ్, సుధాకర్, విజయ్, వెంకటేష్, ధనరాజ్ గౌడ్, రాజు, నాగమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో అనుమతిలేని నారాయణ హైస్కూల్ ను సీజ్ చేయాలి

- విద్యార్థి సంఘాల నేతల డిమాండ్




**మేడిపల్లి జూన్ 18 (మన ప్రజావాణి)** బోడుప్పల్ లో అనుమతి లేకుండా నడుపుతున్న నారాయణ హైస్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ మేరకు గురువారం విద్యార్థి సంఘాల నేతలు స్కూల్ ఆవరణలో నారాయణ స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనుమతి లేకుండా స్కూల్ ను ఏవిధంగా నడుపుతారని వారు అధికారులను ప్రశ్నించారు.విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ విద్యార్థులకు క్లాస్లు నడిపిస్తున్నారని,వెంటనే విద్యాశాఖ అధికారులు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేశారు.విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే దౌర్జన్యంగా స్కూల్ను నడిపిస్తున్న యాజమాన్యాన్ని కట్టడి చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూల్ ను రేపటి నుంచి స్కూల్ ను మూసివేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా బోడుప్పల్ లోని నారాయణ హైస్కూల్ కు ఎలాంటి అనుమతులు లేవంటూ మేడిపల్లి మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. 2026-27 విద్యాదసంవత్సరానికి గాను నారాయణ హైస్కూల్ యాజమాన్యం విద్యాశాఖ నుంచి రెన్యూవల్ గాని రికగ్నీషన్ పొందలేదని ఎంఈవో వెల్లడించారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా విద్యార్థులకు ఆడ్మిషన్లు ఇవ్వడంతో పాటు తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమదృష్టికి వచ్చిందని.ఇది తెలంగాణ విద్యాశాఖ రూల్స్ కు వ్యతిరేకమని పేర్కొంటూ మేడిపల్లి మండల విద్యాశాఖ అధికారి స్కూల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనుమతులు జారీ అయ్యే వరకు అడ్మిషన్లతో పాటు, ఫీజుల వసూళ్లు ఆపాలని . లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎంఈవో నోటీసులు జారీ చేశారు.నడిపిస్తున్నారని, వెంటనే విద్యాశాఖ అధికారులు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేశారు.విద్యాశాఖ నుంచి ఎలా అనుమతులు లేకుండానే దౌర్జన్యంగా స్కూల్ ను నడిపిస్తున్న యాజమాన్యాన్ని కట్టడి చేయాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూల్ను రేపటి నుంచి స్కూల్ను మూసివేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా బోడుప్పల్ నారాయణ హైస్కూల్ కు ఎలాంటి అనుమతులు లేవంటూ మేడిపల్లి మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు.

తమకు న్యాయస్థానం నుంచి స్టేటస్కో ఉంది:

స్కూల్ యాజమాన్య ప్రతినిధి వెల్లడి బోడుప్పల్ లో తాము స్కూల్ ను ఈ విద్యాసంవత్సరం వరకు యధావిధిగా నడిపించేందుకు న్యాయస్థానం స్టేటస్ కో జారీ చేసిందని నారాయణ హైస్కూల్ యాజమాన్య ప్రతినిధి పరమేశ్ స్పష్టం చేశారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వచ్చే మార్చినెల వరకు విద్యాబోధనను అందిస్తామని ఆయన వెల్లడించారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలకు మద్దతు తెలిపిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కౌన్సిలర్లు
- మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ కొలుగురి తిరుపతి శ్రీనివాస్ రాసపల్లి సంజీవ్ మరేపల్లి ప్రశాంత్



**జమ్మికుంట జూన్ 18 (ప్రజావాణి)**తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ కొలుగురి తిరుపతి శ్రీనివాస్ రాసపల్లి సంజీవ్ మరేపల్లి ప్రశాంత్ తదితరులు చేస్తున్నటువంటి రిలే దీక్షలకు మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్నవి న్యాయమైన న్యాయమైన డిమాండ్ల గా తెలుపుతూవారుకోరినట్లుగామున్సిపాలిటిలో పని చేసే ఔటోసోర్సింగ్ ఎన్ఎమ్ ఆర్ పిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలి 2వ పిఆర్సి ప్రకటించి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి కేటగిరి వేతనాలు అమలు చేయాలి మున్సిపాల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబుల్ బెడ్రూమ్స్ ఇందిరమ్మ ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి మున్సిపాల్ కార్మికులకు మరణిస్తే దహనం ఖర్చులకు 30 వేల రూపాయలు ఇవ్వాలి మున్సిపాల్ కార్మికులకు ఒక్కపూట 8 గంటల పని విధానం అమలు చేయాలి.ప్రతి సంవత్సరం మున్సిపాల్లో పనిచేసే శానిటేషన్ వాటర్ వర్క్స్ హరితహారం ఎలక్ట్రిషన్ డ్రైవర్లకు రక్షణ పరికరాలు అందజేయాలి.మున్సిపాల్ పరిధిలో పనిచేసే డ్రైవర్లకుజవాన్లకు మిగతా వారి వలె డ్రైవర్స్ కేటగిరి వేతనం ఇవ్వాలి అని తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్,ఫిరోజ్ మంద రాజేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టు సరికాదు

- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్మల శివ




**ప్రజావాణి శాయంపేట :**గెల్లు శ్రీనివాస్ యాదవ్ నుండి ఎలాంటి పిలుపునివ్వ కున్న కూడా ఉదయం 6 గంటలకె పోలీసులు బిఆర్ఎస్వి సీనియర్ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఇంటి వద్దకు వెళ్లి అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన నాటినుండినేటి వరకు20సార్లు బిఆర్ఎస్విరాష్ట్రనాయకులు కొమ్ముల శివను అరెస్టుచేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరెస్టుల పాలన నడుస్తుదని బిఆర్ఎస్ పార్టీ నుండి ఏలాంటి పిలుపునివ్వకున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు భయపడుతుందని ఎద్దేవా చేశారు రాష్ట్రంలో ఇప్పటికైనా అక్రమ అరెస్టులు నిలిపివేసి మీకున్న ఈ రెండున్నర సంవత్సరాల కాలమైనా ప్రజాపాలన కొనసాగించాలని పిలుపు నిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించడంలో ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలలో విఫలమైందని తెలిపారు రాబోయే కాలంలో ప్రజల చేతిలో విద్యార్థుల యువకుల చేతిలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ పతనం ఖాయమని అన్నారు


## గిరిజన పాఠశాలల ను కుదించి విద్యార్థులకు మోసము చేసే కుట్ర జరుగుతుంది..

- లొత్తూరు,కిలోయి, చీపి గిరిజన పాఠశాలను ఎత్తివేసేందుకు కూటమి సర్కారు సన్నాహాలు చేస్తున్నారు..
- రేషన్ నైజేసన్ విధానాన్ని రద్దు చేయాలి
- గిరిజన శక్తి సంక్షేమ సంఘం , రైతుకూలీ సంఘము నిరసన కార్యక్రమం చేశారు.





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము కొత్తగా తీసుకొచ్చిన విద్యావిధానం వల్ల గిరిజన విద్యార్థులకు నష్టము జరుగుతుందని గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నర్సింహ మూర్తి అలాగే రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్ లు తప్పు పట్టారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పలాస నియోజక వర్గంలో నీ మందస మండలం లోని గిరిజన గ్రామాలైన కిల్లోయి, చీపి, లొత్తూరు గ్రామాల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కొత్త విధానము వల్ల నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు ఆగ్రహము వ్యక్తము చేశారు. ఈ విధానాన్ని రద్దు




చేయక పోతే ఉద్యమ తప్పదు అని గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నర్సింహ మూర్తి అలాగే రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్ లు అన్నారు..

## ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి: తహసిల్దార్







**చెన్నారావుపేట జూన్ 18 ప్రజావాణి** మండల కేంద్రంలో బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు--చేర్పుల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సూపర్వైజర్లు, గ్రామ పాలనాధికారులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం..నేలకొరిగిన చెట్లు

- వెంటనే స్పందించిన సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి.
- సహాయక చర్యల్లో గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,వార్డు సభ్యులు,విద్యుత్ శాఖ అధికారులు.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 18**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో బుధవారం కురిసిన గాలి,వానకు భారీ వేపచెట్టు నేలకొరిగి ఓ కారుపై పడడంతో పాటు విద్యుత్ స్తంభం కూలిపోయింది.ఈ ఘటనతో గ్రామంలో కొంతసేపు ఆందోళన నెలకొంది.అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.వార్డు సభ్యులు,గ్రామస్థులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు .అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు వెంటనే చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు చేపట్టి,విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.చైన్సా సహాయంతో చెట్టు కొమ్మలను తొలగించి కారును సురక్షితంగా బయటకు తీశారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలను వేగంగా పూర్తి చేశారు.ప్రకృతి విపత్తు సమయంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సమన్వయంతో స్పందించి పరిస్థితిని చక్కదిద్దిన తీరుపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే వర్షాకాల నేపథ్యంలో గ్రామస్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలు,చెట్ల కిందకు పోవద్దని,రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ పరిసరాల్లో మోటార్లు,విద్యుత్ కేబుల్ వద్ద తగిన జాగ్రత్తలు









తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,వార్డు సభ్యులు విజయగిరి సదాశివ చారి, పేగ నాగేందర్, కోడమండ్ల రవి ల తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టులు

- జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది
- సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం
- అడ్డుకున్న పోలీసులుగన్ పార్కు వద్ద అరెస్టులు
- ఫెడరేషన్ వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని
- తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలుపెట్టినివాళులర్పించారు
- అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు

**జమ్మికుంట జూన్ 18 (ప్రజావాణి)**రాష్ట్ర ప్రభుత్వ వివక్ష నిర్లక్ష్య వైఖరికి నిరసనగాతమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు ఛలో హైదరాబాద్.కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్. ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు.తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన





జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలనిజర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్ యాదగిరి కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిత్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా కే. పాండురంగారావు పద్మనాభరావు సామ్రాట్ గుప్తా హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్ ఎం.రవికుమార్ సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండేటి నర్సింహా కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్ స్వామిదాస్ పాలడుగు సురేందర్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్ రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్ పర్వతాలు మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై బిఆర్ఎస్ ఏజెంట్ల అవగాహన సదస్సు...

- హాజరైన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి.
- పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో మాజీ శాసనసభ్యురాలు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా ఎస్ ఐ ఆర్ పై బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు



ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా బూత్ ఏజెంట్లకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ విధి విధానాలు , బాధ్యతలపై సమగ్ర అవగాహన ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటర్ గా నమోదు కావడంతో పాటు వారి వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని , అర్హులైన ఓటర్ల జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవ హరించాలని ఎస్ ఐ ఆర్ పై దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మాజీ నల్గొండ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ,



యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గ, మాజీ డిసిసిబి , టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ బూత్ ఏజెంట్లు , జిల్లా , మండల నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అరణ్య అర్బన్ పార్కును వర్చువల్ గా ప్రారంభోత్సవం చేసిన సీ.ఎం

- పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్
- వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు







**నిజామాబాద్(ఆర్మూర్ టౌన్ ప్రతినిధి) జూన్ 18, ప్రజావాణి:** నిజామాబాద్ నగర శివారులో గల మాక్లూర్ మండలం చిన్నాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అరణ్య అర్బన్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ పద్ధతిలో గురువారం గుర్రంగూడ నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అర్పన, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి. భుజంగ రావు, అదనపు డీసీపీ శుభం ప్రకాష్ నగ్రాలే, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తదితరులు అరణ్య అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సఫారీ వాహనంలో పర్యటించి అర్బన్ పార్క్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఓపెన్ జిమ్ లు, వాకింగ్ ట్రాక్, ప్లే జోన్ ఏరియా, కల్వర్టులు, పర్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్, సోలార్ ద్వారా నడిచే బోరుబావులు, రోడ్డు వసతులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ......అటవీ ప్రాంతాన్ని కాపాడడానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అటవీ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అటవీ శాఖ కార్యక్రమాలను సైతం ప్రభుత్వం కొనసాగించిందని గుర్తు చేశారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెట్లు నరకడం ఎంతో సులభం అని, కానీ పర్యావరణానికి, ప్రాణికోటికి ఎంతో మేలు చేకూర్చే మొక్కలు నాటి, వాటిని కాపాడడం గురించి ఎంతో మంది తమకు ఎందుకులే అని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే, పచ్చదనం పెంపొందించబడుతుందని అన్నారు. జిల్లాలో అటవీ శాఖ పరంగా చేపట్టే కార్యక్రమాలకు. జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..... 63వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని, నిజామాబాద్ నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనే 476 ఎకరాల విస్తీర్ణంలో అరణ్య అర్బన్ పార్క్ ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దైనందిన కార్యకలాపాలతో అలసిన వారికి అర్బన్ పార్క్ ఆహ్లాదం పంచుతుందని, వ్యాయామం చేసుకునే వారికి మరింత వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. అర్బన్ పార్క్ లో మరిన్ని వసతులు అందుబాటులో తెచ్చేలా జిల్లా యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. అర్బన్ పార్క్ లో అసాంఘిక శక్తులకు ప్రవేశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంత సంరక్షణ, విస్తీర్ణం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అడవులకు నష్టం కలిగించే వారి పట్ల అటవీశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, డీఎఫ్ఓ సుధాకర్, సర్పంచ్ లు కే.లత, గంగాధర్, చిన్నా, విద్యార్థిని, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడు చిట్టి బాబు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన :

- సామాజిక కార్యకర్త సాయిని నవీన్ కుమార్



**మేడిపల్లి జూన్ 18 ( మన ప్రజావాణి)** మల్లాపూర్ సూరజ్ నగర్ కి చెందిన చిట్టిబాబు గత ఐదు సంవత్సరాల క్రితం కరోనా సమయంలో ప్రమాదంలో తన యొక్క కాలు కోల్పోవడం జరిగింది. గతంలో పలుమార్లు అధికారులకు నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో నేడు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలతో నేరుగా మాట్లాడిన సందర్భంలో సామాజిక కార్యకర్త సాయిని నవీన్ కుమార్ ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పందించి సమస్యకు పరిష్కారం చూపిస్తానని కృతిమకాలు,పెన్షన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సాయిని నవీన్ కుమార్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్



**నడికూడ,జూన్ 18(ప్రజా వాణి):**మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ నేత గురువారం సందర్శించారు. గ్రూప్ 1 ద్వారా ఎంపికై 7 రోజుల శిక్షణ నిమిత్తం మండలానికి వచ్చిన రోహిత్ నేత కు ఎంపీడీవో రామకృష్ణ స్వాగతించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించు విషయాలు, పలు రికార్డుల పట్ల డిప్యూటీ కలెక్టర్ కు అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో కలసి డిప్యూటీ కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ నేత నడికూడ మండలంలోని అన్ని గ్రామాలలో డెవలప్మెంట్ వివిధ కార్యక్రమాలపైన వారం రోజుల పాటు పర్యటిస్తారని నడికూడ ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు.

# లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ ఏఈ ఏసీబీకి చిక్కాడు

- రూ.25 వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



**బొల్లారం, జూన్ 18 (ప్రజావాణి):** బొల్లారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) రామకృష్ణారెడ్డి రూ.25 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం చిక్కాడు.ఏసీబీ డీఎస్పీ కొత్తూరు సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం, బొల్లారం ప్రాంతంలోని పీపీఆర్ హాస్పిటల్ సమీపంలో ఇటీవల ఓ కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో విద్యుత్ కాంట్రాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు కేసు నమోదు కాకుండా చూసేందుకు సంబంధిత వ్యక్తి మహమ్మద్ అఫ్రాజ్ నుంచి ఏఈ రామకృష్ణారెడ్డి రూ.25 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు గురువారం మధ్యాహ్నం లంచం డబ్బులు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వల పన్ని ఏఈ రామకృష్ణారెడ్డిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అనంతరం బొల్లారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో డి.ఎస్. వెంకన్న







**ప్రజావాణి శాయంపేట** మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదులు, భూ భారతి దరఖాస్తులు, మ్యుటేషన్లు, వారసత్వ కేసులు, భూ సమస్యల పరిష్కార విధానం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆర్డీవో రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవల వేగం, పారదర్శకతపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, "రెవెన్యూ శాఖ పేద ప్రజలకు అండగా నిలవాలి. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలి" అని సూచించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం శాయంపేటలోని చేనేత వస్త్ర విక్రయశాలను సందర్శించిన ఆర్డీవో అక్కడ విక్రయిస్తున్న వివిధ రకాల చేనేత వస్త్రాలను పరిశీలించారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాల నాణ్యత, డిజైన్లు, ధరల గురించి వివరాలు తెలుసుకుని కొన్ని వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చేనేత ఉత్పత్తుల నాణ్యత ఎంతో మెరుగ్గా ఉండటంతో పాటు ధరలు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రశంసించారు. ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.తదుపరి చేనేత సంఘాన్ని సందర్శించిన ఆర్డీవో అక్కడ ఉన్న మిషనరీని పరిశీలించారు. యంత్రాల పనితీరు, ఉత్పత్తి ప్రక్రియ గురించి తెలుసుకుని కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మరియు సబ్సిడీలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, చేనేత సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలి..ఎంఈఓ పాపమ్మ





**చెన్నారావుపేట జూన్ 18 ప్రజావాణి** దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి మానుపాటి పాపమ్మ కోరారు. బడిబాట లో భాగంగా గురువారం జల్లి హైస్కూల్, బాపునగర్ యూపీఎస్ పాఠశాలల్లో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జల్లి హైస్కూల్‌లోని భవిత కేంద్రానికి విద్యార్థులను పంపిస్తూ, అక్కడ అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన రిసోర్స్ పర్సన్ల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రవాణా భత్యం, స్కాలర్‌షిప్స్, స్పీచ్, ఫిజియో థెరపీలతో పాటు అలింకో సంస్థ ద్వారా ఇచ్చే ఉచిత ఉపకరణాలను విద్యార్థులు వాడుకోవాలని సూచించారు. అనంతరం ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పెద్ది వెంకటేశ్వరరావు, ఐఈఆర్పీ చిన్నపాక రాము, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చే అన్నదాన ట్రస్టులను కాపాడుదాం...!

- అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదాత సుఖీభవ...!
- అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో ద 725వ రోజు అన్నదానం.
- మానవ సేవే మాధవ సేవ.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -18 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 725వ రోజు సందర్భంగా సాయి అనీష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి అమ్మమ్మ తాతయ్య అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, కూరగాయల మధు మమత దంపతుల, సహకారాలతో గురువారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న మరియు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సిందిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు,

# రూ.2 కోట్లతో బీటీ రోడ్డు, రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ



**బెజ్జంకి, జూన్ 18(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామం నుంచి మల్లెం చెరువు వరకు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన బీటీ రహదారికి గురువారం భూమిపూజ నిర్వహించారు. అలాగే రూ.10 లక్షల వ్యయంతో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు విద్యార్థులకు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రేగులపల్లి సర్పంచ్ లక్ష్మి తిరుపతి, బైరా సంతోష్, గుర్రాల అనురాధ--బాల నరసింహారెడ్డి, జెల్లా ప్రభాకర్, రావుల నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జీల లింగం, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంశీ పట్టివేత...

- డీసీఎంను సీట్ చేసిన తుర్కపల్లి పోలీసులు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆక్షాంక్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ కార్య కలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో , తుర్కపల్లి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తేదీ 18 గురువారం రోజున తుర్కపల్లి పరిధిలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) బియ్యాన్ని గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు ఆలేరు పరిసర ప్రాంతాల నుండి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి గజ్వేల్ , సిద్దిపేట ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైంది.పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సుమారు 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొన సాగిస్తున్నారు. నిందితుల వివరాలు: కేతవత్ ప్రభాస్ , తండ్రి శ్రీను , వయసు (20) వృత్తి డ్రైవర్ , నివాసం కంధిగడ్డ తండా , ఆలేరు మండలం , బానోత్ శివ , తండ్రి లచ్చీరామ్ , వయసు (20) వృత్తి డ్రైవర్ , నివాసం కంధిగడ్డ తండా , ఆలేర్ మండలం. స్వాధీనం చేసుకున్న వస్తువులు ఒక డీసీఎం వాహనం ,100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం , కొనుగోలు చేయడం లేదా రవాణా చేయడం చట్ట రీత్యా నేరమని , ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ రవాణా లేదా నిల్వల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కేసు జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ , డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు , యాదగిరిగుట్ట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శంకర్ పర్యవేక్షణలో, తుర్కపల్లి ఎస్ఐ మహ్మద్ తఖియుద్దీన్ సిబ్బంది ఛేదించారు.

# పరిగి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం..



ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్ 18:పరిగి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు చేపట్టాల్సిన పనులు,అభివృద్ధి కార్యక్రమాల అమలు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొని పట్టణానికి సంబంధించిన వివిధ సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ప్రజా సంక్షేమం మరియు పట్టణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ ,మున్సిపల్ నూతన కమిషనర్ కే.మల్లేష్ ,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత -- పోలీసుల బాధ్యత...

- కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ...
- నేర నియంత్రణే లక్ష్యం.. రౌడీ షీటర్లు, కేడీలపై ప్రత్యేక దృష్టి
- ప్రజలకు సేవలందించేందుకు కామారెడ్డి పోలీసులు సిద్ధం - జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర ...

ప్రజావాణి , జూన్ 18, కామారెడ్డి జిల్లా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, వారు నిర్వహిస్తున్న విధులు, బాధ్యతలపై ఆరా తీశారు.
స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్పీ. ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారానికి ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దాన్ని పక్కాగా అమలు



చేయాలని స్పష్టం చేశారు. అలాగే స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణపై స్పందిస్తూ పట్టణంలో వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, కేడీలు,పాత నేరస్థుల వివరాలపై ప్రతి సిబ్బందికీ పూర్తి అవగాహన ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.పగలు, రాత్రి సమయాల్లో బీట్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఆన్‌లైన్ రికార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. వీటితో పాటు సైబర్ నేరాలు, ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రత వంటి కీలకమైన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.సిబ్బందిని ఉద్దేశించి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, చట్టబద్ధంగా సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణే కామారెడ్డి పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, పోలీసులకు సహకరిస్తూ అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులు, ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని, వారి రక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. “మీ భద్రత -- మా బాధ్యత” అనే నినాదంతో ప్రజలకు మరింత చేరువగా, మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు కామారెడ్డి పోలీసులు కట్టుబడి ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్లో కామారెడ్డి ఎస్ హెచ్ ఓ నరహరి, ఎస్సైలు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## పెన్నార్ కార్మికుల భవిష్యత్తు కోసం ‘చుక్క’ గుర్తుకు ఓటు వేయండి: కాటా శ్రీనివాస్ గౌడ్






పటాన్‌చెరు, జూన్ 18 (ప్రజావాణి): పటాన్చెరు నియోజకవర్గంలోని బండ్లగూడ గ్రామ పరిధిలోని పెన్నార్ పరిశ్రమలో ఈ నెల 20వ తేదీన జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన గేట్ సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్నార్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ -- సీఐటీయూ కూటమి నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగు పడేందుకు, వారికి అనుకూలంగా మెరుగైన వేతన ఒప్పందం కుదిరేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్మికుల ఐక్యతే వారి బలమని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పోరాడే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ -- సీఐటీయూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా “చుక్క” గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మిక సోదరులకు విజ్ఞప్తి చేశారు.పరిశ్రమ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాల సాధన కోసం కూటమి కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల భవిష్యత్తు కోసం పోరాడే నాయకత్వానికే మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ గేట్ సమావేశంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

- కళ్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గురువారం రోజు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద , మధ్య తరగతి కుటుంబాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.అందులో కళ్యాణలక్ష్మి పథకం అత్యంత ముఖ్య మైనదని , ఆడబిడ్డల వివాహాల సమయంలో కుటుంబాల పై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వం లో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని , అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాల అమలు లో పారదర్శకత పాటించాలని సూచించారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని , ఆడ పిల్లల వివాహాల విషయం లో తల్లిదండ్రులకు ఇది గొప్ప ఆర్థిక సహాయంగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేసి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ అధికారులు , ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, లబ్ధిదారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి,జూన్ 18 (ప్రజావాణి)తమ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 51 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.20,67,500 విలువైన సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.

# మల్లేమోనిగూడలో ముమ్మర ‘కమ్యూనిటీ కాంటాక్ట్’ ప్రోగ్రాం

- భారీగా వాహనాలు, మద్యం సీజ్

ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్18:వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పరిగి డివిజన్ పరిధిలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా నేడు తెల్లవారుజామున 05:00 గంటల నుండి పరిగి మండలం మల్లేమోనిగూడ గ్రామంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో భారీ‘కమ్యూనిటీ కాంటాక్ట్’(కార్డన్ అండ్ సెర్చ్) ఆపరేషన్ నిర్వహించారు.దాదాపు 160 మంది అన్ని రకాల ర్యాంకుల పోలీస్ అధికారుల బలగంతో ఈ తనిఖీలు ముమ్మరంగా సాగాయి.గ్రామంలోని ప్రతి ఇల్లాన్ని,అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా సోదా చేశారు.ఈ విస్తృత తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు,1 కారుతో పాటు నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 39 లీటర్ల అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 31 చలాన్లు నమోదు చేసి,రూ. 12,245/- జరిమానా విధించారు. అనుమానస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను పాప్ లాన్ డివైస్ ద్వారా తనిఖీ లు చెయ్యడం జరిగింది.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకే ఈ ముందస్తు తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ శ్రీనివాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా,ఈ సందర్భంగా పోలీస్ అధికారులు గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై





వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ,ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో





కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత కాలంలో యువతను పట్టి పీడిస్తున్న సైబర్ నేరాలు,డ్రగ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.బాల్య వివాహాల నిర్మూలన,పోక్సో చట్టం,మహిళల భద్రత, ఆస్తిపాస్తుల రక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన రహదారి భద్రత నియమాలపై ప్రజలకు,యువతకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమం లో పరిగి సీఐ కొండల్ రెడ్డి,కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి,పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, సిబ్బంది,క్యూ ర్ టీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ ఫోరం నూతన కమిటీ ఏర్పాటు



ప్రజావాణి నంగునూరు జూన్ 18:రాష్ట్ర ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ ఫోరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించి, సంఘం బలోపేతం, ఉప సర్పంచ్‌ల సమస్యలు, గ్రామ పంచాయతీల్లో వారి పాత్ర, హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు.అనంతరం జరిగిన జిల్లా ఉప సర్పంచ్‌ల సమావేశంలో సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మదూరి రాజు, ఉపాధ్యక్షులుగా మెరుపుల బాలరాజు గౌడ్, ధమ్మాగొని ప్రవీణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంకర్, జనరల్ సెక్రటరీగా గణపురం రమేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను రాష్ట్ర నాయకులు అభినందించారు. ఉప సర్పంచ్‌ల హక్కుల సాధన, చెక్ పవర్ పునరుద్ధరణ, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ఉప సర్పంచ్‌ల గౌరవ పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ జిల్లా వ్యాప్తంగా ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఉప సర్పంచ్‌లు, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పలాస కాశిబుగ్గ లోనీ సర్కారు ఆసుపత్రుల్లో రోగులకు ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడము లేదు..

- బోజనము పై నిబంధనలు అమలు చేయడం లేదు
- నాణ్యత లేని వంటలు తో రోగులను అనారోగాల భారిన పడేస్తున్నారు.
- ఫుడ్ కాంట్రాక్టర్ వైజాగ్ నుంచి చక్రము నడుపుతున్నారు
- తూతూ మంత్రంగా మమా అనిపిస్తున్న అధికారులు
- ఎవరు తనకేమీ చేయలేరంటున్నా గుత్తేదారుడుడు ?






పలాస ప్రజావాణి ప్రతినిధి పలాస కాశీబుగ్గ ల్లో ఉండే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం చేరిన వారి కోసం అలాగే తోడుగా ఉండే వారికి ఉచితంగా ఉదయము రాత్రి భోజనం ,అలాగే టిఫిన్ కూడా రోగులకు ఇవ్వాల్సి ఉంది. అందుకు సంబంధించిన సర్కార్ నిబంధనలు ప్రకారం కాంట్రాక్టర్ కోసము నోటిఫికేషన్ విడుదల చేశారు.దీనికి సంబంధించిన సర్కార్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం చేరిన రోగులకు ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడము లేదు. విశాఖ లోని ఓ పెద్దమనిషి కాంట్రాక్టు దక్కించుకున్న ఆయన ఇక్కడ పలాస జంట పట్టణాల్లో నీ సర్కారు ఆసుపత్రిల్లో రోగులకు




ఇచ్చే ఆహారం పై మెనూ పాటించడము లేదు. నాసి రకం వంట కాలు తో బోజనానికి వచ్చిన వారికి కల్తీ ఆహారాలు ఇనస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా నుంచి ఆహార తనిఖీ అధికారి పలాస సర్కార్ ఆసుపత్రుల్లో తనిఖీలు చేసి వాస్తవాలు వెలుగులోకి రాకుండా చూస్తున్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఉన్నతి అధికారలు జోక్యము చేసుకొని పలాస జంట పట్టణాల్లోనీ సర్కారు అడుపత్రిల్లో రోగులకు ఇచ్చే ఆహారం పై నిజాలు వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుంది: నీలం మధు ముదిరాజ్

- తెల్లాపూర్‌లో శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహణ





**తెల్లాపూర్, జూన్ 18 (ప్రజావాణి):** నూతన దేవాలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని, భక్తి భావం మనుషుల్లో మానసిక ప్రశాంతతను,సానుకూల శక్తిని నింపుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జ్యోతిరావు పూలే కాలనీలో వెలసిన శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో శ్రీ శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. జూన్ 16 నుంచి 18 వరకు మూడు రోజులపాటు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.మహోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన పూర్ణాహుతి, ప్రత్యేక పూజల్లో నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆకాంక్షించారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఫౌండర్స్ కొల్లూరి అమృత సత్యయ్య దంపతులు, కొల్లూరి భరత్, ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రజలందరిపై భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డాకూర్ రామ్మోహన్ రెడ్డి, లింగం, మధుసూదన్, రవిచారి, పాండు, బాబు గౌడ్, ఐలేష్ యాదవ్, ధరణి రాజు, రాజేష్, లక్ష్మణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలకు 45 కోట్లతో మురిగినీటి సుద్ది కరణ యంత్రాంగాన్ని మంజూరు ముఖ్యమంత్రి మంత్రులకు పాలాభిషేకం

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుసుంకరి రమేష్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం



**జమ్మికుంట జూన్ 18 (ప్రజావాణి)**హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు 45 కోట్లతో మురిగినీటి సుద్ది కరణ యంత్రాంగాన్ని మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కే దక్కుతుంది ప్రణవ్ బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ను ఒప్పించి ఈ మహత్తర కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేసి హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు కానుకగా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రులకు అదే విధంగా నియోజకవర్గ ఇన్చార్జి వర్గీకరణ బాబు కి పాలాభిషేకం చేయడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రులకు అదే విధంగా నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సాయిని రవి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య మున్సిపల్ కౌన్సిలర్లు ఒగ్గు రమేష్ ఎగిత అశోక్ కుతాడి తిరుపతి పాతకాల అనిల్ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి యాట్ల అశోక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి లింగారావు నాగమల్లి అశోక్ పొనగంటి రవీందర్ పొన్నగంటి మధు పోతుల శ్రీనివాస్ పాత ప్రసాద్ రెడ్డి రాజ్ కుమార్ కమలాకర్ ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# పుల్కల్ సొసైటీలో పక్కదోవ పట్టిన ఫర్టిలైజర్ బ్యాగులు

- పుల్కల్ సొసైటీలో తీవ్ర అవినీతి
- రైతుల నోట్లో మట్టి కొట్టిన వైనం
- సొసైటీ చైర్మన్. అనంత రావు కులకర్ణి. కార్యదర్శి నాగయ్య ఇష్టారాజ్యం
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు
- వీరిపై చర్యలు తీసుకునేది ఎవరు
- మామూళ్ల మత్తులో వ్యవసాయ శాఖ అధికారులు







**సమగ్ర ప్రజావాణి జూన్ 18.** పుల్కల్ మండలం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక సహకార సంఘం లో తీవ్ర అవినీతి జరుగుతుంది గ్రామంలో ఉన్న సన్న చిన్న కారు రైతులకు తక్కువ ధరలకు ఫర్టిలైజర్ పలు రకాల విత్తనా లను తక్కువ ధరకు సరఫరా చేయవలసి ఉన్నప్పటికీ ఇట్టి సహకార సంఘం లో రైతులకు ప్రతిసారి తీవ్ర అన్యాయమే జరుగుతుంది ఇటీవల పుల్కల్ సొసైటీకి 100 బ్యాగుల డిఏపి ఫర్టిలైజర్ వచ్చినప్పటికీ అట్టి ఫర్టిలైజర్ను రైతులకు ఇవ్వవలసి ఉన్నప్పటికీ సొసైటీ చైర్మన్ అనంతరావు కులకర్ణి. సీఈవో నాగయ్య ఇద్దరు కుమ్మక్కై ఎవరికి తెలియకుండా సొసైటీ చైర్మన్ కు 50. సంచులు .సీఈవో కు 30 .సంచులు తీసుకు వెళ్లడం ఎంత వరకు సమంజసం అని రైతులు వా పో తున్నారు మరి మిగిలిన 20. బ్యాగుల కు కేవలం 10 బ్యాగులు మాత్రమే రైతులకు ఇచ్చి చేతులు దులుపుకున్నారు మిగతా పది బ్యాగులు గడ్డ కట్టడంతో అట్టి బ్యాగులను సొసైటీ డైరెక్టర్లకు ఇవ్వడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు రైతులకు న్యాయం చేయవలసిన వ్యవసాయ అధికారులు వారితో కుమ్మక్కై పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుంటూ రైతుల నోట్లో మట్టి కొట్టుతున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని రైతులు లబోదిబో మంటున్నారు ఇలాంటి అవినీతికి పాల్పడుతున్న వారిపై జిల్లా అధికారులు స్పందించి వారిని వెంటనే విధుల నుండి తొలగించడమే కాకుండా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు అంతేకాకుండా పుల్కల్ సొసైటీ చైర్మన్ అనంతరావు కులకర్ణి.

సైటీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న నాగయ్య పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం కాకుండా వారిని విధులనుండి వెంటనే తొలగించాలని గ్రామ రైతులు కోరుతున్నారు

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం.. ఎరువుల దుకాణాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు"



**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి:** రానున్న వానకాలం--2026 సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా మండల కేంద్రంలోని ఆగ్రోస్‌తో పాటు ప్రైవేట్ విత్తన, ఎరువుల దుకాణాల్లో అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సీఐ రమేష్, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పున్నం చందర్‌రెడ్డి, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న విత్తనాలు, ఎరువుల నిల్వలు, ధరల పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు విక్రయించడం, బిల్లుల్లేకుండా ఎరువులు అమ్మడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. ప్రతి దుకాణదారుడు స్టాక్ వివరాలను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు.విత్తన ప్యాకెట్లు, ఎరువుల బస్తాల విక్రయాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను ఇతర అవసరాలకు అక్రమంగా మళ్లించడం, కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.వానకాలం సాగు సీజన్ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మండలానికి అవసరమైన యూరియా, డీఏపీతో పాటు ఇతర ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని ఏఓ పున్నం చందర్‌రెడ్డి తెలిపారు. రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్దే కొనుగోళ్లు చేసి, తప్పనిసరిగా రసీదులు తీసుకుని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు

- ముల్కనూరు సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య



**మన ప్రజావాణి ప్రతినిధి --చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామ సర్పంచ్ సాంబరి భారతమ్మ కొమురయ్య తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్ గారికి బదిలీ సందర్భంగా శాలువా కప్పి చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించడంలో ఆయన చేసిన కృషి, సహకారాన్ని కొనియాడుతూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.కొత్త స్థానంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్నికలసంఘంమార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి.

- ఎమ్మార్వో రాణి







**నడికుడ,జూన్ 18(ప్రజా వాణి ):**మండల కేంద్రంలో బీఎల్ఓల సమావేశం నడికూడ మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో బూత్ లెవల్ ఆఫీసర్ల(బీఎల్ఓ) సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మార్వో రాణి ఎన్నికల శాఖ అధికారులు హాజరై ఓటరు జాబితాల నిర్వహణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు--చేర్పులు, ఓటరు గుర్తింపు వివరాల సవీకరణ తదితర అంశాలపై బీఎల్ఓలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటరు జాబితాలను నిరంతరం పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.సమావేశంలో బీఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఓటరు నమోదు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, బీఎల్ఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో 28 రోజుల హుండీ ఆదాయం...!

- రూ.1,70,65,200/- నగదు రూపం.
- బంగారం -- 080 గ్రాములు,500 మిల్లి గ్రాములు.
- మిశ్రమ వెండి -- 07 కిలోల 400 గ్రాములు.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -18 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 28 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ. 1,70,65,200/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా,మిశ్రమ బంగారం -- 080 గ్రాములు,500 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి -- 07 కిలోల 400 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి, డీఈవో భాస్కర శర్మ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి వారు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 18 (ప్రజావాణి)**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలోభాగంగా) ఈరోజు (18.06.2026) శ్రీ సీతారామంజనేయ భజనమండలి, తెనాలి,గుంటూరు జిల్లా వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడిందిఈ కార్యక్రమములో గణగణమునకు, నమశ్శివాయ, శ్రీశైలంలో వెలసిన, కైలాసగిరిలోన, ఓం హరశంకరా, హరహర శంభో, గంగాజటాధర, శివుడు తాండము మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైన వాటిని కమల, అరుణ, సాహిత్య, జయశ్రీ, ధనలక్ష్మి, రాధ, నాగమణి, కుమారి తదితరులు ఆలాపించనున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




## వెంకీ-కల్యాణ్ రామ్ మల్టీస్టారర్..

### అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ లాంచ్

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తి రేపుతున్న భారీ మల్టీస్టారర్ చిత్రానికి ఈరోజు అధికారికంగా అంకురార్పణ జరిగింది. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ తొలిసారి కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా పూజా కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు, నిర్మాత అల్లు అరవింద్ వంటి సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ సినిమాలో కథానాయికల వివరాలను కూడా చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. వెంకీ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేశ్ నటిస్తుండగా, కల్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి నటించనుంది. దగ్గుబాటి, నందమూరి హీరోల కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంస్థలు భాగస్వామ్యం వహిస్తున్నాయి. జాతీయ అవార్డు విజేత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి, చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

## విజయ్ కేవలం స్క్రీన్ హీరో మాత్రమే కాదు: సమంత ప్రశంసలు



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నటుడు జోసెఫ్ విజయ్‌ను ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు బుధవారం చెన్నైలో కలిశారు. విజయ్ కేవలం వెండితెరకే పరిమితమయ్యే కథానాయకుడు కాదని, అంతకుమించిన గొప్ప బాధ్యతలను నిర్వర్తించేందుకే ఆయన జన్మించారని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ భేటీ అనంతరం ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్టును పంచుకున్నారు. "చెన్నైలో అడుగుపెట్టగానే ఈరోజు అనిర్వచనీయమైన ఆనందం కలిగింది. మన ముఖ్యమంత్రిని కలవబోతున్నానన్న ఆలోచన ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. విజయ్ సార్ కేవలం వెండితెర హీరోగా మాత్రమే ఉండాల్సిన వ్యక్తి కాదని నాకు ఎప్పుడూ అనిపిస్తుండేది. ఆయనకున్న ప్రజాబలం, ప్రజలు ఆయన పట్ల చూపే ఆదరణ చూస్తుంటే, ఆయన ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన వ్యక్తి అని నా నమ్మకం" అని సమంత తన పోస్టులో పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న సినీ కెరీర్‌ను వదులుకుని, ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టడం సామాన్యమైన విషయం కాదని, అందుకు ఎంతో ధైర్యం కావాలని ఆమె కొనియాడారు. "అటువంటి సవాలును స్వీకరించే సాహసం కొందరికే ఉంటుంది. తనను నమ్మిన వారి అంచనాలను ఆయన కచ్చితంగా అధిగమిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆమె తెలిపారు. ఈ నూతన ప్రయాణంలో విజయ్‌కు సంపూర్ణ శక్తి, వివేకం, ధైర్యం చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ మొత్తం 234 స్థానాలకు గాను 108 సీట్లను సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ క్రమంలోనే ఆయన మే 10న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో 2016లో విడుదలైన 'తెరి' చిత్రంలో విజయ్, సమంత కలిసి నటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సమంత, నందిని రెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నారు.



## ఫేడౌట్ అనుకుంటే బౌన్స్ బ్యాక్..




టాలీవుడ్ లో హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ ఎప్పుడు ఎలా మారుతుందో అంచనా వేయడం చాలా కష్టం. ఒకట్రెండు ఫ్లాపులు పడినా లేదా కాస్త గ్యాప్ వచ్చినా ఇక ఫేడౌట్ అయిపోయారని ఈజీగా డిసైడ్ చేసేస్తారు. టాలెంటెడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ విషయంలో కూడా రీసెంట్ గా ఇలాంటి కామెంట్స్ గట్టిగానే వినిపించాయి. తెలుగులో ఆమెకు అవకాశాలు దాదాపు తగ్గిపోయాయనే టాక్ నడుస్తున్న టైమ్ లో.. సడెన్ గా రెండు భారీ ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టి ఇండస్ట్రీకి పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో మెంటల్ మదిలో, చిత్రలహరి, బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో లాంటి సక్సెస్ ఫుల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ కు ఆ తర్వాత ఆశించిన స్థాయిలో సరైన బ్రేక్ రాలేదు. ఆమె కెరీర్ పూర్తిగా స్లో అయిపోయినట్లే అనిపించింది. రీసెంట్ గా వచ్చిన సింగ్ గీతం సినిమాలో కూడా ఆమె కేవలం ఒక చిన్న క్యామియో రోల్ కే పరిమితం అయింది. దీంతో ఆల్మోస్ట్ ఆమె కెరీర్ గ్రాఫ్ పడిపోయిందా అనేలా కామెంట్స్ వచ్చాయి. కానీ ఆమె ప్లానింగ్ వేరేలా ఉంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో రాబోతున్న ఆదర్శ కుటుంబం సినిమాలో నివేదా ఒక క్రేజీ ఛాన్స్ దక్కించుకుని అందరి దృష్టి తనవైపు తిప్పుకుంది. త్రివిక్రమ్ సినిమాల్లో లేడీ క్యారెక్టర్స్ కు ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ప్రాజెక్ట్ లో ఆమె రోల్ చాలా పవర్ ఫుల్ గా, సెకండ్ హాఫ్ లో కథను మలుపు తిప్పేలా ఉండబోతోందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది.



## నేటి నుంచి 'పెద్ది'లో మరో ఆరు నిమిషాల కొత్త సన్నివేశాలు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రంలో కీలక మార్పులు చేశారు. విడుదలై రెండు వారాలు పూర్తయిన నేపథ్యంలో ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతి కల్పించేందుకు చిత్రంలో కొత్త సన్నివేశాలను జోడిస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. గురువారం నుంచి థియేటర్లలో ప్రదర్శించే వెర్షన్‌లో అదనంగా 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల కొత్త ఫుటేజీని చేర్చనున్నారు. దీంతో సినిమా నిడివి మరింత పెరగనుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కొత్త సన్నివేశాలతో 'పెద్ది' అనుభూతి మరింత మెరుగవుతుందని పేర్కొంది.

ఇటీవల జాన్వీ కపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రం నుంచి తొలగించారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కొత్త ఫుటేజీని జోడించడం ఆసక్తికరంగా మారింది. అయితే కొత్తగా చేర్చిన సన్నివేశాల్లో ఏమి ఉంటాయనే విషయాన్ని నిర్మాతలు వెల్లడించలేదు. మరోవైపు, గురువారం నుంచి ఈ చిత్రాన్ని సాధారణ టికెట్ ధరలతో ప్రదర్శించనున్నారు. దీంతో ప్రేక్షకుల ఆదరణ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. జూన్ 4న విడుదలైన 'పెద్ది'కి తొలి రోజుల్లో మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో ఈ చిత్రం బలమైన వసూళ్లు సాధించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం 14వ రోజున దేశవ్యాప్తంగా రూ.2.45 కోట్ల నికర వసూళ్లు రాబట్టిన ఈ సినిమా మొత్తం ఇండియా నెట్ కలెక్షన్లు రూ.226 కోట్లకు చేరాయి. గ్రాస్ వసూళ్లు రూ.267 కోట్లకు పైగా నమోదైనట్లు సమాచారం. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన మధ్య ప్రదర్శితమవుతున్న ఈ చిత్రానికి కొత్త సన్నివేశాలు ఎంతవరకు కలిసివస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

## తిరుమల కొండపై సందడి చేసిన 'మా ఇంటి బంగారం' టీమ్



స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి-యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం రేపు జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు చిత్ర విజయం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్, ప్రమోషన్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

## 'డ్రాగన్'లో నీల్ నెక్స్ట్ లెవెల్ ప్లాన్.. ఫ్యాన్స్‌కు ఫుల్ ఫీస్ట్!



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ప్యాన్-ఇండియా మూవీ 'డ్రాగన్'. ఇటీవలే ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా వచ్చిన గ్లిమ్స్ సోషల్ మీడియాను ఎలా షేక్ చేసిందో మనందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా తాజాగా ఈ మూవీ నెక్స్ట్ షెడ్యూల్‌కు సంబంధించి ఒక మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ క్రేజీ న్యూస్ విన్న నందమూరి ఫ్యాన్స్ ఇప్పుడే థియేటర్లలో పూనకాలు గ్యారెంటీ అని ఫిక్స్ అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**శ్రీలంక కొండల్లో హై-ఓల్టేజ్ యాక్షన్:**

ప్రస్తుతం డ్రాగన్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఇక టీమ్ ముఖ్యమైన సీన్లు షూట్ చేస్తున్నారు. డ్రాగన్ తదుపరి భారీ షెడ్యూల్ కోసం చిత్ర యూనిట్ మొత్తం శ్రీలంకకు పయనం కానుంది. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్ సీన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో మనకు తెలుసు. ఇక శ్రీలంకలోని అద్భుతమైన, కనువిందు చేసే లొకేషన్లలో ఎన్టీఆర్‌పై కొన్ని మైండ్ బ్లాంక్ అయ్యే హై-ఓల్టేజ్ యాక్షన్ సీన్లను ప్లాన్ చేశారు నీల్. వచ్చే నెలలో ప్రారంభం కాబోయే ఈ భారీ షెడ్యూల్‌తో సినిమాకు సంబంధించిన ఒక మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అవ్వబోతోందని సమాచారం.: ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ క్రష్, బ్యూటిఫుల్ నటి రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే బాలీవుడ్ ఎగర్‌గ్రీన్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ వర్సటైల్ యాక్టర్ బిజూ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ భారీ క్యాస్టింగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com